మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.manananationalistvoice.com
epaper.manananationalistvoice.com



రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు



ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 147 | 13 బుధవారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం


# నన్ను కెలికారు

- కన్న పేగును క్షోభ పెడుతున్నారు
- నా కుటుంబానికి పెట్టిన నిప్పంటించారు
- ఆ నిప్పు వాళ్లనే దహించి వేయబోతోంది
- తప్పు చేయలేదని నా కొడుకు చెబుతున్నాడు
- తప్పు చేసినట్లు తేలితే శిక్ష అనుభవించాల్సిందే
- కోర్టు నిర్ణయమే నాకు శిరోధార్యం
- కరీంనగర్ "హిందూ ఏక్తా యాత్ర"లో కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
- బండి సంజయ్ హిందూ ధర్మ పరిరక్షకుడు
- సంజయ్ కు అండగా నిలవాలంటూ హిందువులకు హంపి పీఠాధిపతి పిలుపు
- ఏక్తా యాత్రకు జన ప్రభంజనం
- కరీంనగర్ కాషాయ మయం
- జన సంద్రమైన కరీంనగర్ వీధులు
- కాషాయ శ్రేణుల జోష్..హిందుత్వ వాదుల నినాదాలతో ముందుకు సాగుతున్న ఏక్తా యాత్ర
- వినూత్న రీతిలో కళారూపాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్న హిందూ ఏక్తా యాత్ర



**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

"ఏ తప్పు చేయలేదని నా కొడుకు చెబుతున్నాడు. నిజానిజాలు కోర్టులు తేలుస్తాయి. తప్పు చేసినట్లు తేలితే శిక్ష అనుభవించాల్సిందే. చట్టం ముందు అందరూ సమానమే. కోర్టు నిర్ణయమే నాకు శిరోధార్యం. చట్టానికి కట్టుబడి ఉన్నాలి అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.

వివరాలు 2లో




# జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ

### రెండోవిడతపై 21న కేబినేట్‌లో ఖరారు చేస్తాం

### స్పెషల్ డ్రైవ్ ద్వారా డబుల్ ఇళ్లు పంపిణీ

### అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,మే12నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ ప్రారంభించనున్నట్లు తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ఆదిలాబాద్‌లో ప్రారంభిస్తామని చెప్పారు. మంగళవారం గృహనిర్మాణశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల విధివిధానాలను ఈనెల 21న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఖరారు చేస్తామని పొంగులేటి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం స్థలాలు గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు.

వివరాలు 2లో

# కృష్ణా జలాల వినియోగంపై చర్చ

### ఎపికి 10 , తెలంగాణకు

### 16 టిఎంసిల కేటాయింపు

**హైదరాబాద్,మే12నేషనలిస్ట్ వాయిస్**

ఏపీ, తెలంగాణ తాగునీటి అవసరాల మేరకు కృష్ణా జలాలను వినియోగించుకోవాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశంలో నిర్ణయించారు. హైదరాబాద్‌లో జరిగిన కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశంలో ఇరు రాష్ట్రాల ఈఎన్‌సీలు, ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. సాగర్‌లో ఆగస్టు 15 వరకు ఏపీకి 10 టీఎంసీల వినియోగానికి కేఆర్ఎంబీ అనుమతించింది. తెలంగాణకు సాగర్ నుంచి 16, శ్రీశైలం నుంచి 6 టీఎంసీల వినియోగానికి అంగీకారం తెలిపింది. ఏపీ ఇప్పటికే ఎక్కువ నీరు వాడుకుందని సమావేశంలో తెలంగాణ అధికారులు కేఆర్ఎంబీ దృష్టికి తీసుకెళ్లారు.

# తమిళ సిఎం విజయ్ సంచలన నిర్ణయం

- బడులు, గుడులు, బస్టాండ్ల వద్ద వైన్ షాప్‌ల ఎత్తివేత
- రెండు వారాల్లోగా మూసేయాలంటూ ఆదేశాలు
- విజయ్ సోషల్ మీడియాకు పెరుగుతున్న ఆదరణ



02

# పోక్సో కేసులో కుల ప్రసక్తి ఉండదు

- చట్టం అందరికీ ఒకేలా ఉంటుంది
- పొన్న వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమన్న పిసిసి చీఫ్



02

# ఉదయనిధి మరోమారు అనుచిత వ్యాఖ్యలు

### సనాతన ధర్మంపై నోరు పారేసుకున్న డిఎంకె నేత

### ఉదయనిధి వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేత

**చెన్నై,మే12నేషనలిస్ట్ వాయిస్**

తమిళనాడు మాజీ ఉప ముఖ్య మంత్రి, డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ మరోసారి సనాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. మూడేళ్ల క్రితం ఉదయనిధి సనాతన ధర్మంపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియాతో పోల్చుతూ దానిని నిర్మూలించాలని వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. పలువురు కోర్టులలో పిటిషన్లు కూడా వేశారు. తాజాగా, మంగళవారం మధ్యాహ్నం తమిళనాడు అసెంబ్లీలో కూడా ఉదయనిధి అదే తరహా వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని అసెంబ్లీ వేదికగా ప్రసంగించారు. అసెంబ్లీ కొత్త స్పీకర్‌గా ఎన్నికైన జె.సి.డి. ప్రభాకర్‌ను అభినందిస్తూ చేసిన ప్రసంగంలో ఉదయనిధి స్టాలిన్ ఈ వ్యాఖ్య చేశారు.

# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం


- ధాన్యం,మొక్కజొన్న పంట కొనుగోళ్లపై నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను హెచ్చరించారు



**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 12**

యాదాద్రి భువనగిరి జిల్లా మంగళవారం,మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లపై సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి,ధనసరి అనసూయ (సీతక్క), అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి, సమీక్షించారు.

వివరాలు 2లో



# బిఆర్ఎస్ ముఖ్యనేతలతో కెసిఆర్ భేటీ

### - పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రధానంగా దృష్టి

**గజ్వేల్,మే12నేషనలిస్ట్ వాయిస్**

బీఆర్ఎస్ ముఖ్య నేతలతో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భేటీ దాదాపు ఆరు గంటలుగా కొనసాగింది. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్ వివిధ అంశాలపై పార్టీ నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు ప్రక్రియ, పార్టీ ఇన్‌ఛార్జ్‌ల నియామకం సహా పార్టీ బలోపేతం వంటి ముఖ్యమైన విషయాలపై కేసీఆర్ అధ్యక్షతన చర్చ జరిగినట్లు సమాచారం.

వివరాలు 2లో



# ఆనాటి జైళ్లు దుర్భరంగా ఉండేవి

### బ్రిటిష్ హయాంలో నరక కూపాలుగా జైళ్లు

### తానూ ఎమర్జెన్సీలో జైలుకు వెళ్లి వచ్చా

### చంచల్‌గూడాలో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభంలో గవర్నర్




**హైదరాబాద్,మే12నేషనలిస్ట్ వాయిస్**

స్వాతంత్ర్యానికి ముందు జైళ్లు ఎంత అమానవీయంగా ఉండేవో ప్రజలకు తెలియ జేయాల్సి ఉందని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తెలిపారు. మంగళవారం చంచల్‌గూడ జైలులో ఏర్పాటు చేసిన మ్యూజియం, ఫీల్ ది జైల్‌ను ఆయన ప్రారంభించారు.అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. స్వాతంత్రానికి పూర్వం జైల్లో గడిపిన వారు ఎలా ఉండేవారనే విషయం ఈ మ్యూజియంను చూస్తే తెలుస్తుందన్నారు. తెలంగాణ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభించడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు.

వివరాలు 2లో

# అసోం సిఎంగా హిమంత బిశ్వశర్మ



02

- ప్రమాణ కార్యక్రమానికి ప్రధాని హాజరు
- ఎన్డీఏ ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు రాక

RNI : TGTEL/25/A4284

మొదటిపేజీ తరువాయి

## ఆనాటి జైళ్లు దుర్భరంగా ఉండేవి

ఈ మ్యూజియంలో ఉన్నది కేవలం ఇతిహాసానికి సంబంధించిన వస్తువులు కాదన్నారు. స్వాతంత్రానికి ముందు జైళ్లలో ఉన్నవారు ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారో ఈ మ్యూజియం ద్వారా తెలుస్తుందని చెప్పారు. శిక్షల పేరుతో సంస్కారాన్ని, శరీరాన్ని, మనస్తత్వాన్ని విరగ్గొట్టే ప్రయత్నం చేశారని బ్రిటిష్ పాలనలో సాగిన అకృత్యాలను ఆయన వివరించారు.మన కోసం మన పూర్వీకులు పడ్డ కష్టాన్ని తెలుసుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని ప్రజలకు తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. విద్యార్థి నాయకుడిగా ఉన్న సమయంలో తాను పలుమార్లు జైలుకు వెళ్లానన్నారు. ఎమర్జె÷న్సీ సమయంలో 21 రోజులు తాను జైల్లో ఉన్నానని ఆయన గుర్తు చేసుకున్నారు. అప్పుడే జైలు ఎలా ఉంటుందో తనకు తెలిసిందని వివరించారు. గతంలో ఉత్తరప్రదేశ్‌లో కళ్యాణ్ సింగ్ ప్రభుత్వంలో జైళ్ల శాఖ మంత్రిగా తాను పని చేశానని తెలంగాణ గవర్నర్ గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జైళ్లలో తాను పలు సంస్కరణలు తీసుకొచ్చానని తెలిపారు. ఈ సంస్కరణలతో ఖైదీలు సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ రోజు మ్యూజియంలో చూసిన దృశ్యాలతో.. మళ్లీ ఆనాటి జ్ఞాపకాలు తనకు గుర్తుకు వచ్చాయన్నారు. ఖైదీలలో ప్రతి ఒక్కరూ క్రిమినల్స్ కాదని.. పరిస్థితులు వారిని ఆ సమయంలో నిందితులుగా మార్చాయని వివరించారు. ఖైదీలలో మార్పు తీసుకురావడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జైలు అధికారులకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. మరోసారి తప్పుచేసే ఆలోచన రాకుండా ఖైదీల్లో పరివర్తన తీసుకురావాలని అధికారులకు స్పష్టం చేశారు. సాధారణ ప్రజల కోసం చంచల్‌గూడ జైలు అధికారులు వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. జైలు ఆవరణలో 'జైల్ మ్యూజియం', 'ఫీల్ ది జైల్' పేరుతో ప్రత్యేక బ్లాక్‌ను ప్రారంభించారు.

మొదటిపేజీ తరువాయి

## తమిళ సిఎం విజయ్ సంచలన నిర్ణయం

**చెన్నై,మే12నేషనలిస్ట్ వాయిస్**

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు, దేవాలయాలు, బస్‌స్టాండ్స్‌కి 500 మీటర్ల దూరంలో ఉన్న 717 వైన్ షాపులన్నిం టినీ క్లోజ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. తమిళనాడు రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ దుకాణాలను రెండు వారాల్లోగా మూసివేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత విజయ్ జారీ చేసిన తొలి ఉత్తర్వు ఇది. ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రంలో టాస్మాక్ 4,765 మద్యం దుకాణాలను నిర్వహిస్తోంది. వీటిలో 276 మద్యం దుకాణాలు ప్రార్థనా స్థలాల సమీపంలో, 186 విద్యా సంస్థల సమీపంలో, 255 బస్ స్టాండ్‌ల సమీపంలో ఉన్నాయి. వీటిని వెంటనే తొలగించాలని సీఎం ఆదేశించారు. కాగా మద్యం అమ్మకాల ద్వారానే రాష్ట్రానికి భారీగా ఆదాయం సమకూరుతోంది. అయినప్పటికీ.. ప్రజా సంక్షేమం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తమిళనాడు ప్రభుత్వం వెల్లడించింది. 2025 సంవత్సరంలో మద్యం అమ్మకాల ద్వారా రాష్ట్రానికి రూ.48,000 కోట్ల ఆదాయం వచ్చినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఇకపోతే తమిళనాట దళపతి విజయ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. వయసుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల్లో ఆయనను అభిమానించే వారు ఉన్నారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ ఏకంగా 108 స్థానాల్లో విజయం సాధించింది.

మొదటిపేజీ తరువాయి

## అసోం సిఎంగా హిమంత బిశ్వశర్మ

**గౌహతి,మే12నేషనలిస్ట్ వాయిస్**

అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ ప్రమాణస్వీకారం చేశారు.అస్సాంలో వరుసగా రెండోసారి సీఎం పదవిని చేపట్టిన తొలి భాజపా నేతగా హిమంత నిలిచారు. ఆయనతో పాటు మరో నలుగురు మంత్రులు ప్రమాణం చేశారు. ఉదయం 11.40 గంటలకు గువాహటిలోని వెటర్నరీ కాలేజీ ఫీల్డ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. బిశ్వ శర్మతో పాటు బీజేపీ నుంచి ఇద్దరు, ఏజీపీ, బీపీఎఫ్ నుంచి ఒక్కొక్కరు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అస్సాంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడం ఇది వరుసగా మూడోసారి కాగా, అసోం ముఖ్యమంత్రిగా శర్మ పగ్గాలు చేపట్టడం రెండోసారి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, పలువురు కేంద్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు హాజరయ్యారు.హిమంత బిశ్వ శర్మతో పాటు రామేశ్వర్ తేలి, అతుల్ బోరా, చరణ్ బోరో, అజంతా నియోగ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, కొత్త టీమ్‌తో కలిసి పూర్తి అంకితభావంతో పటిష్టమైన, మరింత అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన అస్సాంను నిర్మిస్తామని శర్మ ప్రకటించారు. హిమంత బిశ్వ శర్మ తొలిసారి 2021లో సీఎంగా ప్రమాణ స్వీకారం చేసారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది.

## పోక్సో కేసులో కుల ప్రసక్తి ఉండదు

**హైదరాబాద్,మే12నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వాఖ్యలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసు వ్యవహారంలో మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి లేదా ప్రభుత్వానికి పొన్నం వ్యాఖ్యలతో ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. మంగళవారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కులసంఘం మధ్యవర్తిత్వం, వివాహం ద్వారా ఇలాంటి తీవ్రమైన కేసులను పరిష్కరించుకోవాలని పొన్నం అన్నారని తెలిపారు. పొన్నం సూచనలను కాంగ్రెస్ ఖండిస్తోందని మహేశ్ గౌడ్ వ్యాఖ్యానించారు. మైనర్ల విషయంలో చట్టపరంగా ఇబ్బందులు తప్పవని చెప్పుకొచ్చారు. పోక్సో చట్టప్రకారం నిందితులకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. నేర పరిశోధనలో నిందితుడి కులం లేదా సామాజిక హోదాతో సంబంధం లేదని తెలిపారు. బండి సంజయ్ ఈ కేసులో కుల రాజకీయాలను తీసుకురావడం దురదృష్టకరమని అన్నారు. ఈ కేసులో ఎవరినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయాల్సిన అవసరం కాంగ్రెస్‌కి ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని తేల్చిచెప్పారు.

మొదటిపేజీ తరువాయి

## బిఆర్ఎస్ ముఖ్యనేతలతో కెసిఆర్ భేటీ

ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ ప్రధాన కార్యదర్శులు, మండలి, శాసనసభా పక్షాల ఉపనాయకులు పాల్గొన్నారు. అలాగే అసెంబ్లీ డిప్యూటీ ఎ÷–లోర్ లీడర్లు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసన మండలి ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసూదనాచారి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు ఎల్.రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఉన్న గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల రద్దుపైనా సుదీర్ఘ చర్చ కొనసాగినట్లు తెలుస్తోంది. ఈ కమిటీల స్థానంలో కొత్త కమిటీలను ఎన్నుకోవాలని కేసీఆర్ ఆదేశించినట్లు సమాచారం. కమిటీల్లో పార్టీ కోసం కష్టపడి పని చేసే యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా నేతలతో కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల తెలంగాణ పర్యటనపైనా కేసీఆర్ ఆరా తీస్తున్నట్లు సమాచారం. బండి సంజయ్ కుమారుడి కేసు వ్యవహారం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశం గురించి కేసీఆర్‌కు బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ వివరించినట్లు సమాచారం. కొత్తగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపైనా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించారు. అలాగే ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై బలంగా పోరాటాలు చేయాలని నేతలను కేసీఆర్ ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా పార్టీ బలోపేతం, కొత్త కమిటీల నియామకంపై దృష్టి సారించారు.

# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

మొదటిపేజీ తరువాయి

వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ.మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రైవేట్ గోదామును అవసరమైతే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని,అవసరమైన అన్ని చట్టాలను వినియోగించి నిల్వ సదుపాయాలను పెంచాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లు,రైతు బజార్లను తాత్కాలిక షెడ్లుగా వినియోగించాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీలు, ఉన్నత స్థాయి పోలీసు అధికారులు కొనుగోలు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని,అవసరమైన వాహనాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలో స్థానిక హమాలీలను వంద శాతం వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలని,ఎక్కడా కూడా హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీలు అధిక మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తే వారి లైసెన్సులను రద్దు చేయాలని, అవసరమైన పోలీసుల సహకారం తీసుకోవాలని స్పష్టం చేశారు.కొన్ని చోట్ల ధాన్యం రైస్ మిల్లులకు చేరిన తర్వాత రైతులకు రశీదులు ఇస్తుండటం వల్ల కోతలు జరుగుతున్నాయని,ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదని సీఎం స్పష్టం చేశారు.కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన అనంతరం రైతులకు వెంటనే రశీదులు ఇవ్వాలని,రైస్ మిల్లుల వద్ద ఎలాంటి కోతలు ఉండకూడదని ఆదేశించారు. పంట రవాణా కోసం ఖాళీగా ఉన్న అన్ని వాహనాలు, ట్రాక్టర్లు,డీసీఎంలను పూర్తిస్థాయిలో వినియోగించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ప్రతి రైస్ మిల్లుకు కొనుగోళ్ల పర్యవేక్షణ కోసం సమర్థవంతమైన అధికారిని నియమించాలని, ఆయా అధికారులు ప్రతి రోజూ నివేదికలు పంపించాలని సీఎం ఆదేశించారు.కొనుగోళ్ల వ్యవహారంపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు మిషన్ మోడ్‌లో పని చేయాలని సీఎం ఆదేశించారు. ప్రతి రోజు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు.కొనుగోళ్ల అంశాన్ని తేలికగా తీసుకునే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతిరోజూ వివిధ సమస్యలపై రైతులు రోడ్డెక్కుతున్న పరిస్థితి రావొద్దని,రవాణా కోసం నిబంధనల ప్రకారం వాహనాలు ఇవ్వని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. అనంతరం పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.ఈ యాసంగి సీజన్‌లో తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 25 లక్షల 78 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద 11 లక్షల 52 వేల టన్నుల ధాన్యం పెండింగ్‌లో ఉందన్నారు.రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపుల కోసం ఇప్పటివరకు రూ. 3,873 కోట్లను బ్యాంకుల ద్వారా విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల 68 లక్షల గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్లు హమాలీలు,రవాణా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు.క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే ఫీడ్‌బ్యాక్ అందేలా వ్యవస్థ ఉండాలని సూచించారు.ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ సంచులు, హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు వేగంగా జరిగేలా ట్యాబ్ ఎంట్రీలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.యాసంగి సీజన్‌లో భారీగా మొక్కజొన్న దిగుబడి వచ్చిందని, రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం,మొక్కజొన్న తెలంగాణలోకి రాకుండా అధికారులు అప్రమత్తంగా



ఉండాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన బందోబస్తు,విజిలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల సూచనలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ కొనుగోళ్ల వేగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.రాష్ట్రంలో పెద్ద ఎత్తున మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు.రాబోయే ఒక నెల అత్యంత కీలకమని, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగి, ఎకరానికి సగటున 25 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందన్నారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం రాష్ట్ర మంత్రివర్గం రూ. 4,178 కోట్లను ఆమోదించిందని తెలిపారు. ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా 8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరగగా, ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించిన తర్వాత ప్రైవేట్ వ్యాపారులు కూడా అధిక ధరలకు మరో 6 లక్షల టన్నులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం 14 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల నిల్వ అవసరం ఉండగా ఇప్పటికే 10 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యాన్ని సిద్ధం చేసినట్లు చెప్పారు. అవసరమైన గన్నీ సంచులు అందుబాటులో ఉంచామని, అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా సరఫరాలో కొంత అంతరాయం ఉన్నప్పటికీ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రైతులు స్వయంగా గన్నీ సంచులు తీసుకువస్తే డీబీటీ ద్వారా చెల్లింపులు చేస్తున్నామని పేర్కొన్నారు. హమాలీలు,గన్నీ సంచులు, నిల్వ సామర్థ్యం అంశాలపై కలెక్టర్లతో నిరంతర సమన్వయం కొనసాగుతోందని తెలిపారు. హమాలీ చార్జీలను ఒక్కో సంచికి రూ. 8.50కు పెంచినట్లు చెప్పారు. అవసరమైన రవాణా వాహనాలను కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఈ వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం లోడ్ లను ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకొని కాంటా వేయాలని, కాంటా వేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీలు ఎప్పటికప్పుడు పూర్తి చేసి,కాంటా వేసిన వెంటనే మిల్లులకు తరలించాలన్నారు.కేంద్రాల వద్ద కాని మిల్లుల వద్ద కాని హమాలీల సరిపడ లేకపోతే హమాలీల సంఖ్య పెంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.ధాన్యం మిల్లులకు తరలించేందుకు అవసరమైతే అదనంగా లారీలు పెట్టాలన్నారు. ట్రాన్స్పోర్ట్ అధికారులు సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి లారీల కొరత లేకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, మిల్లుల వద్ద ఒక ప్రత్యేక అధికారిని నియమించి క్షేత్రస్థాయిలో పరిశీలించి కొనుగోలు ఆలస్యం కాకుండా వెంటనే పరిష్కరించేందుకు ఒక అధికారిని నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపి ప్రతిరోజు నివేదికలు సమర్పించాలన్నారు.ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవకతవకలు జరగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లా సివిల్ సప్లై మేనేజర్ హరికృష్ణ, జిల్లా సివిల్ సప్లై అధికారి రోజా రాణి,జిల్లా కో–ఆపరేటివ్ అధికారి మురళి,ట్రాన్స జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నన్ను కెలికారు

మొదటిపేజీ తరువాయి

"సమాజమే నా కుటుంబమని భావించి జీవితమంతా సమాజం కోసమే పనిచేసిన. ఏ ఇంట్లో కష్టమొచ్చినా పెద్ద కొడుకునై అండగా ఉన్నా. కానీ కొడుకుకు టైమివ్వలేకపోయా. జరుగుతున్న పరిణామాలకు తప్పు నాదే. క్షమించండి" అని తెలంగాణ సమాజానికి విజప్తి చేశారు. జీవితాంతం నా బాటలోనే నడిచిన నా భార్య కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా చేతనైనంత సాయం చేసిందని, ఈరోజు కన్న పేగునే క్షోభకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా తాను భయపడేది లేదని స్పష్టం చేసిన బండి సంజయ్ "నన్ను కెలికారు. నా కుటుంబానికి నిప్పంటించారు. ఆ నిప్పుతోనే అవినీతి, కుట్రలు చేసే వాళ్ల సామ్రాజ్యాన్ని దహించి వేస్తా. అవినీతి గడీలను బద్దలు కొడతా"అని అన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం కరీంనగర్ లోని వైశ్యాభవన్ నుండి "హిందూ ఏక్తా యాత్ర" ప్రారంభమైంది. హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి ఏక్తా యాత్రకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేలాది మంది ఈ యాత్రకు తరలివచ్చారు. వేలాది మంది కాషాయ శ్రేణులతో కరీంనగర్ జన సంద్రమైంది. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి బండి సంజయ్ ఉద్వేగ భరిత ప్రసంగం చేశారు. ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...లిఈ లైట్ల ఫోకస్ ఎక్కువైంది. నేను మాట్లాడుతుంటే లైట్ల కాంతికి కళ్లల్లో నీళ్లు వస్తే ఏడుస్తున్నానని అనుకునేరు. నేను భయపడ. బండి సంజయ్ కంట తడి పెట్టే రకంకాదు. టవర్ సర్కిల్ పై కాషాయ జెండాను ఎగరేశాం. కరీంనగర్ ప్రజలకు హ్యాట్సాఫ్. హిందువుల ఐక్యతను చాటేందుకే 16 ఏళ్లుగా హిందూ ఏక్తా యాత్ర చేస్తున్నా. జై శ్రీరాం అనే నినాదమే హిందూ ధర్మాన్ని కాపాడుతుంది. హిందూ సమాజానికి ఆపదొస్తే జై శ్రీరాం నినాదంతో తెగించి కొట్లాడతాం. కరీంనగర్ గడ్డ రక్తం నాలో ప్రవహిస్తుంది. కరీంనగర్ లో గల్లీగల్లీలో ప్రజా సమస్యలపై కొట్లాడిన. చిన్న కార్యకర్తగా మొదలైంది నా ప్రస్తానం. నా జీవితం కష్టాలు, బాధలే. బాధలను చూసి భయపడి పారిపోయేటోడ్ని కాను.మీరే నా కుటుంబం. సమాజమే నా ఇల్లు అనుకున్న. హార్ట్ లో స్టంట్ ఉన్నా హార్ట్ ఫుల్ గా 1600 కి.మీలు నడిచిన. తెలంగాణ ప్రజల కష్టాలను పంచుకున్న. నాటి పాలకులు నాపై రాళ్ల దాడి చేసినా, 109 కేసులు పెట్టి జైలుకు పంపినా భయపడలే. ఏ హిందువుకు ఆపదొచ్చినా అండగా ఉన్నా. మీ ఇంట్లో పెద్ద కొడుకునైన. నా టైమంతా సమాజానికే ఇచ్చిన. నా కొడుకుకు టైమియ్యలేకపోయిన. నా కొడుకును క్రిమినల్ గా చూపే ప్రయత్నం చేస్తున్నారు. నేను ఏ తప్పు చేయలేదని నా కొడుకు చెబుతున్నాడు. అయినా నా కొడుకును నేను సమర్థించడం లేదు. చట్టాన్ని, న్యాయాన్ని గౌరవిస్తా. కోర్టు



నిర్ణయాన్ని శిరసావహిస్తాం. చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చు. నా భార్య సైతం నన్ను ఫాలో అవుతోంది. నేనున్నా లేకున్నా కార్యకర్తలకు చేతనైనంత సాయం చేస్తోంది. ఈరోజు నా కుటుంబానికి నిప్పంటించారు. ఆ నిప్పుతో అవినీతి వ్యవస్థను దగ్ధం చేస్తా. అవినీతి, కుట్రలు చేసే గడీల బద్దలు కొడతా. నన్ను, నా కుటుంబాన్ని, నా కార్యకర్తలను ఇబ్బంది పెట్టినోడిని విడిచి పెట్టే ప్రసక్తే లేదు. బండి సంజయ్ భయపడే ప్రసక్తే లేదు. కాషాయ జెండా పట్టి కష్టాలు పడుతూనే ఉన్నా. అయినా బాధపడను..ధర్మం కోసం పోరాడుతూనే ఉన్నా. నా కొడుకుకు టైమివ్వకుండా నేను తప్పు చేసిన. తప్పు నాదే.... నన్ను క్షమించండి. తప్పు చేయలేదని నా కొడుకు చెబుతున్నాడు... నిరూపించుకోవాలని చెప్పిన. నా చివరి శ్వాస వరకు హిందూ ధర్మం కోసమే పనిచేస్తా. ఇయాళ నా కొడుకుపై జరుగుతున్న దాడిని చూసి కన్నపేగు తల్లడిల్లుతోంది. నా కొడుకు సంఘటన మమ్ముల్ని ఇబ్బంది పెడుతుంటే... 29 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటుంటే ఆ కుటుంబాలు పడుతున్న క్షోభ గుర్తుకొస్తోంది. శ్రీరామ చంద్రుడికే కష్టాలు తప్పలేదు. శ్రీరామచంద్రుడే నాకు ఆదర్శం. కష్టాలు భరిస్తా. ఆనాడు రాక్షసులు ఆంజనేయస్వామికి నిప్పంటిస్తే ఏమైంది? లంకా దహనమైంది. నేను హనుమంతుడి భక్తుడిని. నా కుటుంబానికి నిప్పంటించారు. ఆ నిప్పుతో అవినీతికి పాల్పడుతూ కుట్రలు చేసే వాళ్ల సామ్రాజ్యాన్ని దహనం చేస్తా. అవినీతి గడీలను కూల్చివేస్తా. వదిలిపెట్టే ప్రసక్తే లేదు.

# జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొలిక్కి వచ్చిన నేపథ్యంలో సీఎం రేవంత్ సూచన మేరకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 వ తేదీన ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడతను లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలపై ఈ నెల 21 వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు అధికారులతో మంత్రి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్ ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి మహ్మద్ అజారుద్దీన్, శాసన మండలిలో చీఫ్ విప్ మహేందర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం దూరదృష్టి లేకుండా హైదరాబాద్ నగరానికి దూరంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించడం వల్ల జరిగిన నష్టం కళ్లముందే కనిపిస్తున్నదన్నారు. అటువంటి తప్పు పునరావృత్తం కాకుండా పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు 5 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించే విధంగా నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకుని స్థలాలను గుర్తించి తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

# విద్యార్థుల్లో క్రమశిక్షణ - సంస్కారం పెంపొందించాలి :జిల్లా పరిషత్ సీఈఓ సి.హెచ్. ఎల్లయ్య

**తూప్రాన్, మే, 12. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**





తూప్రాన్ మండలం ఘనపూర్ పి.ఎం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును మెదక్ జిల్లా పరిషత్ సీఈఓ మరియు తూప్రాన్ మండల పరిషత్ ప్రత్యేక అధికారి శ్రీ సి.హెచ్. ఎల్లయ్య గారు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమయాన్ని వృథా చేయకుండా విద్యార్థులు తమలోని ప్రతిభను వెలికితీసుకునే అవకాశంగా సమ్మర్ క్యాంపును భావించాలని అన్నారు. మంచి విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం, పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యతా భావం కూడా విద్యార్థులకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా కళలు, క్రీడలు, యోగ, సంభాషణా నైపుణ్యాలు వంటి అంశాల్లో కూడా అభివృద్ధి చెందాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే చిన్ననాటి నుంచే పట్టుదల, ఆత్మవిశ్వాసం, సమయపాలన అలవర్చుకోవాలని హితవు పలికారు. తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు సత్ప్రవర్తనతో ముందుకు సాగాలని అన్నారు. తెలంగాణ విద్యాశాఖ ఆదేశాల మేరకు వేసవి సెలవుల్లో విద్యార్థుల మానసికోల్లాసం, సృజనాత్మకత పెంపొందించేందుకు సమ్మర్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి డా. పర్వతి సత్యనారాయణ తెలిపారు. ఈ క్యాంపులో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, యోగ, డాన్స్, ఇండోర్ గేమ్స్, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. శ్రీనివాస్, ఏఏపీసీ చైర్‌పర్సన్ శ్రీమతి ఓ. కరుణశ్రీ, ఉపాధ్యాయులు, శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు. సమ్మర్ క్యాంపు ప్రారంభోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధిలో తుమ్మల పాత్ర మరువలేనిది

## -ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు-తుమ్మల 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంపై ఆత్మీయ సభ

**భద్రాద్రి కొత్తగూడెం, మే12(నేషనలిస్ట్ వాయిస్):**

ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాత్ర మరువలేనిదని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రశంసించారు. చుంచుపల్లి మండలం పరిధిలోని కమ్మ సత్రంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంపై రాజకీయాలకు అతీతంగా ఆత్మీయ సభను మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాంబశివరావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధిలో మంత్రి తుమ్మల అగ్రగామిగా నిలుస్తారని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాక రాష్ట్రంలోనే అవినీతి రహిత ఆదర్శ నేతగా చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తి తుమ్మల అని స్పష్టం చేశారు. తుమ్మల ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేస్తారు గానీ గెలిచిన తరువాత ఏ పార్టీ నాయకుడికైనా అభివృద్ధికి సంబంధించిన ఏ పనినైనా చేసి పెడతారని చెప్పారు. తాను రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన ప్రతిసారీ తుమ్మల సహకారం మార్చిపోలేనిదని వివరించారు. వామపక్షాలతో పొత్తు ధర్మానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చిన నేత తుమ్మల అని కొనియాడారు. నలుగురు ముఖ్యమంత్రుల వద్ద పనిచేసిన ఘనత తుమ్మల నాగేశ్వరరావుకే దక్కుతుందన్నారు. ఆయన ఇంకా నలబై సంవత్సరాలు రాజకీయంలో ఉంటు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

**అభివృద్ధికి చిరునామా తుమ్మల...**

ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి చిరునామాగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు నిలుస్తారని పలువురు వక్తలు కొనియాడారు. ఏజెన్సీ వాసుల తలరాత మార్చిన మన్యం సూర్యుడు తుమ్మల అని వివరించారు. రహదారులతో పల్లెలు ప్రగతి బాట పట్టించిన రథ సారథి తుమ్మల అని చెప్పారు. పామాయిల్ సాగుకు బాటలు వేసిన మార్గదర్శకుడు అన్నారు. ఎన్టీఆర్ దీవెనలతో రాజకీయాల్లో అడుగుపెట్టి క్రమశిక్షణతోపదవులు అంటే ప్రజా సేవ అని ఆదర్శ రాజకీయాలకు బాటలు వేసిన అజాత శత్రువు గాంధేయ వాది తుమ్మల అని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకుల మన్ననలు పొందిన ప్రజా నాయకుడు తుమ్మల అంటూ అభివర్ణించారు. ముందు తరాలకు మేలు చేసే పనులు చేసిన సోషల్ రిఫార్మర్ అని ప్రశంసించారు. సాగునీటి ప్రాజెక్టులు జాతీయ రహదారుల నిర్మాణానికి పెద్దపీట వేశారన్నారు. ఎన్టీఆర్ అడుగు జాడల్లో చంద్రబాబు దార్శనికత బాటలో కేసీఆర్ తో సాన్నిహిత్యం ప్రస్తుతం రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక కాలం మంత్రిగా రికార్డ్ నమోదు చేసిన అరుదైన నాయకుడు తుమ్మల నాగేశ్వరావు అని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు మల్లెల రవిచంద్ర, ఎస్కే సాబీర్ పాషా, బిక్కసాని నాగేశ్వరరావు, నాగ సీతారాములు, మోత్కూరి ధర్మారావు, గడిపెల్లి కవితతో పాటు ప్రముఖ రాజకీయ నాయకులు, మంత్రి తుమ్మల నాగేశ్వరావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





**భద్రాద్రి కొత్తగూడెం, మే12(నేషనలిస్ట్ వాయిస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. హనుమాన్ జయంతి సందర్భంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్య క్రమాలు జరిగాయి. ఉదయం సాయంత్రం సమయంలో హను మంతుడికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ నుండి హనుమాన్ విగ్రహాలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వ హించడం జరిగింది. హనుమాన్ విగ్రహాల ర్యాలీతో హోరెత్తింది. లక్ష్మీదేవి పల్లి మండలం ముర్రేడు బ్రిడ్జి పక్కన ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో కూడా పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. రైటర్ బస్తి పెద్దమ్మ తల్లి, శ్రీ త్రిమాత దేవాలయంతో పాటు పలు హనుమంతుడి దేవాలయాల్లో అభిషేకాలు జరిగాయి. హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ గుడిలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# వడ్ల కొనుగోలు ప్రక్రియపై అధికారుల సమీక్ష

**తూప్రాన్, మే 12. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వడ్ల కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని సీఈఓ గారు మరియు తహసీల్దార్ గారు అధికారులకు సూచించారు. మంగళవారం వారు ఐకేపీ సెంటర్‌తో పాటు నవదుర్గా రైస్ మిల్ మరియు సాయినాథ్ రైస్ మిల్లులను సందర్శించి కొనుగోలు ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఐకేపీ సెంటర్‌లో వడ్ల తూకం, తేమ శాతం పరీక్షలు, నిల్వ విధానాలు తదితర అంశాలను పరిశీలించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు చేసి, ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రక్రియ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం నవదుర్గా రైస్ మిల్ మరియు సాయినాథ్ రైస్ మిల్లులను సందర్శించిన అధికారులు, వడ్ల మిల్లింగ్ ప్రక్రియ, నిల్వ సౌకర్యాలు, ధాన్యం నాణ్యత పరిరక్షణ చర్యలను పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర చెల్లింపులు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి, కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.





# తూప్రాన్ మండలంలో వరి కొనుగోలు కేంద్రాలపై జెడ్పీసీఈఓ ఎల్లయ్య సమీక్ష

**తూప్రాన్, మే 12. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

తూప్రాన్ మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు మరియు వివిధ శాఖల అధికారులతో మండల ప్రత్యేక అధికారి, జిల్లా జెడ్పీసీఈఓ శ్రీ ఎల్లయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రధానంగా వరి కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైతులకు అందిస్తున్న సేవలు, ధాన్యం సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయుటపై అధికారులకు పలు సూచనలు చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.సమీక్ష సమావేశం అనంతరం జెడ్పీసీఈఓ ఎల్లయ్య యవాపూర్ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లు, ధాన్యం నిల్వలు, తూకం ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని తగిన సూచనలు చేశారు.అనంతరం నవదుర్గ రైస్ మిల్లును సందర్శించి ధాన్యం తరలింపు, నిల్వ మరియు మిల్లింగ్ ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. తదుపరి గణపూర్ గ్రామంలో జరుగుతున్న కులగణన సర్వే ప్రక్రియను పరిశీలించి, సర్వే సిబ్బందికి ఖచ్చితమైన సమాచారం సేకరించేందుకు అవసరమైన సూచనలు చేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జెడ్పీసీఈఓ ఎల్లయ్య పేర్కొన్నారు.





# సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ఘనంగా "అంతర్జాతీయ నర్సుల దినోత్సవం"

**భద్రాద్రి కొత్తగూడెం,మే12(నేషనలిస్ట్ వాయిస్):**

కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా జరిగాయి. రోగుల సేవలో నిరంతరం శ్రమిస్తూ వైద్య రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న నర్సుల అంకితభావాన్ని ఈ సందర్భంగా యాజమాన్యం వైద్య బృందం కొనియాడింది. ముందుగా ఆధునిక నర్సింగ్ వ్యవస్థకు పునాది వేసిన ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేయడంతో వేడుకలు ప్రారంభమయ్యాయి.నర్సింగ్ సిబ్బంది అందరూ తమ వృత్తి పట్ల నిబద్ధతతో ఉంటామని రోగులకు నిరంతరం సేవలందిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు నర్సులకు ఆసుపత్రి ఉన్నతాధికారులు "ఉత్తమ నర్స్" అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ "వైద్యుడు చికిత్స అందిస్తే, ఆ చికిత్స విజయవంతం కావడంలో నర్సుల సేవలు ఎంతో కీలకం. సింగరేణి కార్మికుల ఆరోగ్య సంరక్షణలో మీ పాత్ర వెలకట్టలేనిదని ప్రశంసించారు. నర్సుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సింగరేణి ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్లు వైద్యులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రశాంతంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలి --జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, మే,12. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ జరుపుకోవాలి

బక్రీద్ పండుగను ఆనందోత్సాహాలతో పాటు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. మంగళవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్ లో వివిధ శాఖల సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ సమాజంలో సౌభ్రాతృత్వం, ప్రేమ, పరస్పర గౌరవం పెంపొందించే ఈ పవిత్ర పండుగను అందరూ ఐకమత్యంతో నిర్వహించాలని సూచించారు.

బక్రీద్ పండుగ త్యాగానికి, సేవా భావానికి ప్రతీక అని పేర్కొంటూ, పేదలకు సహాయం చేయడం, అవసరమైన వారికి తోడ్పాటు అందించడం అన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ..బక్రీద్ సందర్భంగా మసీదులు, ప్రార్థనా స్థలాలు ప్రజలు ఎక్కువగా గుమికూడే ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతుందని వెల్లడించారు. ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరించి పండుగను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,ఆర్డీఓ రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి వెంకట స్వామి, మున్సిపల్ కమిషనర్లు, పశుసంవర్ధక శాఖ అధికారులు, డి ఎస్ పి లు ,సి ఐ లు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీశ్రీశ్రీ శివాంజనేయస్వామి దేవాలయ గణపతి పోచమ్మ మైసమ్మ దేవతల ప్రతిష్టా మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

**జడ్చర్ల ( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ ) మే 12**

జడ్చర్ల నియోజకవర్గశీ కోడ్గల్ మండలం మక్తపల్లి గ్రామంలో జరిగిన శ్రీశ్రీశ్రీ శివాంజనేయస్వామి దేవాలయ గణపతి పోచమ్మ మైసమ్మ దేవతల ప్రతిష్టా మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో ఎప్పుడూ ముందే ఉంటూ.. భక్తి భావంతో ప్రజలందరి క్షేమాన్ని కాంక్షించే ధీశాలి. గణపతి, పోచమ్మ, మైసమ్మ దేవతల ఆశీస్సులు ప్రజలందరికీ అందాలని కోరుతూ, ఉత్సవంలో పాల్గొన్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అనంతరం



ఆలయ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ గారిని శాల్వతో సత్కరించడం జరిగింది

# "అమ్మకు అక్షరమాలపై రిసోర్స్ పర్సన్స్‌కు శిక్షణ కార్యక్రమం

**తూప్రాన్, మే 12. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో "అమ్మకు అక్షరమాల" నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమంపై రిసోర్స్ పర్సన్స్‌కు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి అధ్యక్షత వహించగా, వయోజన విద్య ఆధ్వర్యంలో మెప్మా జిల్లా అధికారి హనుమంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, మండలంలో నిరక్షరాస్యులను గుర్తించడం జరిగిందని తెలిపారు. వారిని మూడు నెలల పాటు "అమ్మకు అక్షరమాల" ద్వారా చదవడం, రాయడం నేర్పించి నిరక్షరాస్యతను పూర్తిగా నిర్మూలించడమే "ఉల్లాస్" పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు కనీసం సంతకం చేసే స్థాయికి చేరుకోవాలని ఆయన సూచించారు. రిసోర్స్ పర్సన్స్ గ్రామాల్లో నిరక్షరాస్యులకు సమర్థవంతంగా బోధన అందించి వారిలో అవగాహన కల్పించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎంసీ, ఆసియా, ఎస్‌జిహెచ్ మహిళలు, రిసోర్స్ పర్సన్స్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




## చేగుంట మండల్ కర్నాలపల్లిలో ఐకెపి కొనుగోలు సెంటర్ ను పరిశీలించిన రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

**చేగుంట మే 12( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టు )**

చేగుంట మండలం కర్నాలపల్లి గ్రామంలో ఐకెపి కొనుగోలు సెంటర్ పరిశలించిన రాష్ట్ర, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి రాష్ట్ర రైతు మెంబెర్ భవాని రెడ్డి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సందర్భంగా వారు మాట్లాడుతూ హరీష్ రావు ఖబడ్దార్ రైతులతో రాజకీయం చేయడం సరికాదు, మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులను ఆదుకునేలా ఉండాలి, కానీ వారితోని మీ నీచ రాజకీయాలు రైతుల వద్ద చేయొద్దని ఈ సందర్భంగా వారు అన్నారు, ఏదైనా సమస్య ఉంటే జిల్లా కలెక్టర్ గానీ,రాష్ట్ర రైతు కమిషన్ కి గాని, లేక రాష్ట్ర సంబంధిత మంత్రులు గాని తెలియ చేయాలి అన్నారు, అనంతరం జిల్లా అధికారులతో కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే రెండు రోజుల్లో తలించాలని ఆదేశించారు, ఈ కార్యక్రమం లో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, వడియారం సర్పంచ్ సాయికుమార్ గౌడ్, రెడ్డిపల్లి పిఏసిఎస్ చైర్మన్ మ్యాకల పరమేష్,ఉపాధ్యక్షులు మసాయిపేట్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్, మొహమ్మద్ ముజామిల్, స్టాలిన్ నర్సింలు కాశబోయిన శ్రీనివాస్, అన్నం ఆంజనేయులు, కుర్మ లక్ష్మి, దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పడాల రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్యా,కాసాన్ పల్లి సర్పంచ్ బిక్య నాయక్,చేగుంట ఉపసర్పంచ్ మొహ్మమ్మద్ రఫీ, చందాయిపేట్ ఉపసర్పంచ్ నగేష్ గుప్తా,కర్ణంపల్లి గ్రామ అధ్యక్షులు చింతఆకుల లింగం, ఉపాధ్యక్షులు శేఖర్ గౌడ్, సినియర్ నాయకులు యాదిరెడ్డి, రాంపూర్ మాజీ సర్పంచ్ కాశబోయిన భాస్కర్,యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, అయిత పరంజ్యోతి,సర్పంచ్ బండారి లాలు, బాస రాజు, కొండల్ రెడ్డి, రాజారామ్,వివిధ గ్రామాల సినియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన డిఆర్ఓ

**చేగుంట మే 12( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్)**

చేగుంట తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్ సందర్శించి, కార్యాలయంలో కొనసాగుతున్న పనులపై సమీక్ష నిర్వహించారు, ఈ సందర్భంగా సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని పెండింగ్లో ఉన్న భూభారతి దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని సూచించారు, అలాగే సదా బైనామాలకు సంబంధించిన పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.



# తూప్రాన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా వెంకటరాజ్ గౌడ్ బాధ్యతల స్వీకారం

**తూప్రాన్, మే 12. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**




తూప్రాన్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా గత రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహించిన శ్రీ రంగకృష్ణ గారు బదిలీపై ఇతర ప్రాంతానికి వెళ్లగా, ఆయన స్థానంలో శ్రీ వెంకటరాజ్ గౌడ్ గారు నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తూప్రాన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు శ్రీ రంగకృష్ణ గారి సేవలను ప్రశంసించారు. తన పదవీ కాలంలో ఆయన ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేశారని పేర్కొన్నారు. నేరాల నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కారం, పోలీస్-ప్రజల మధ్య సత్సంబంధాల పెంపులో ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. బదిలీ సందర్భంగా శ్రీ రంగకృష్ణ గారు మాట్లాడుతూ, "ప్రజల సహకారం, పోలీస్ సిబ్బంది సమిష్టి కృషితోనే తూప్రాన్ పరిధిలో శాంతి భద్రతలను సమర్థవంతంగా నిర్వహించగలిగాను. ప్రజల ప్రేమ, ఆదరణ ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి" అని భావోద్వేగంగా తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ వెంకటరాజ్ గౌడ్ గారు మాట్లాడుతూ ప్రజలకు సత్వర సేవలు అందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పోలీస్ శాఖ సేవలు కొనసాగుతాయని అన్నారు.

# అధికారులారా రైతుల వైపు చూడండి..

## ఖాళీ బస్తాల పంపిణి ఏది -మాజీ సర్పంచ్ రాజిరెడ్డి

**దోమ నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 12**

దోమ... ధాన్యం కొనుగోళ్లు - సరఫరా బాధ్యత గల అధికారులు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల ఇబ్బందుల పట్ల ద్రుష్టి సారించాలి అని మాజీ సర్పంచుల నేత కె రాజిరెడ్డి అధికారులను కోరారు మంగళవారం అయన రైతు వేదిక దగ్గర వచ్చి రబి వరి ధాన్యం కొనుగోలు కు సంబందింఛి క్లస్టర్ విస్తరణ అధికారి తో మాట్లాడారు రైతులకు ఖాళీ బస్థల పంపిణి కూడా జరగలేదు అని తెలుసుకున్న మాజీ సర్పంచ్ రాజిరెడ్డి అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్త పరిచారు అరుగాలం శ్రమించి చేతికి వచ్చిన పంటను సైతం అమ్ముకోవడం కోసం రైతులు క్యూ లో నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది అధికారుల నిర్లక్ష్యమా పాలకుల తప్పిదమా అని అన్నారు, డీసీఎంస్ ఐకేపీ పిఎ సీస్ శాఖల ఆధ్వర్యాల్లో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలి, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు నీడ తాగు నీరు సౌకర్యాలు కల్పించాలి రైతులు పండించిన పంటలు కొనుగోలు కోసం గత సంత్సరం నుండి రైతులు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావని రైతుల పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వ హయం లో గోరంగా మారిందన్నారు.



# కళ్యాణలక్ష్మి -- షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**అడవిదేవులపల్లి మే : 12 (నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )**

మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) చేతుల మీదగా అడవిదేవులపల్లి మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఎంతో అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు,నూతన దంపతులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలి శ్రీనివాస్ మండల నాయకుల బండి నాగేశ్వర రావు వీరబోయిన వెంకటేశ్వర్లు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీలం వీరాంజనేయులు పసుపులేటి శ్రీనివాస్ మున్న వెంకటేశ్వర్లు అధికారులు, మండల నాయకులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా హనుమాన్ జయంతి

**చేగుంట మే 12( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్)**

చేగుంట మండలం కర్నాల్ పల్లి లోని హనుమాన్ దేవాలయంలో మాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, స్వామివారికి వివిధ రకాల పంచామృతాల అభిషేకంతో పాటు హోమం నిర్వహించారు, కృప కటక్షా లు ప్రతి ఒక్కరిపై ఉండాలని వారు కోరుకున్నట్లు తెలిపారు



## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

## ఏడుగురు వ్యక్తుల అరెస్ట్

**మహబూబ్నగర్ (నేషనలిస్ట్ వాయిస్ జిల్లా రిపోర్టర్ )మే 12**

వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐ పి ఎస్ ఆదేశానుసారం జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల పైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ షేక్ అన్వర్ పాషా తెలిపారు. ఈ క్రమంలో యాలాల పి ఎస్,పరిధిలోని పగిడ్యాల్ గ్రామ శివారులో బహిరంగ ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం అందడంతో, టాస్క్ ఫోర్స్ బృందం మెరుపు దాడి నిర్వహించింది. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుండి జూదానికి ఉపయోగిస్తున్న ,రూ. 65,610/- (అరవై ఐదు వేల ఆరు వందల పది రూపాయలు) నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న నగదుతో పాటు పట్టుబడిన ఏడుగురు నిందితులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం యాలాల పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు ఇన్ స్పెక్టర్ అన్వర్ పాషా పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు, జూదం వంటివి నిర్వహిస్తే జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐ పి ఎస్,ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.



## కల్లుగీత పారిశ్రామిక సంఘం చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన జుకంటి రాజగౌడ్

**చేగుంట మే 11 (నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )**

నూతన కల్లుగీత పారిశ్రామిక సంఘం చైర్మన్ గా మోత్కూరి చంద్రశేఖర్ గౌడ్ ఎన్నికైన సందర్భంగా హైదరాబాద్ లోని తన కార్యాలయంలో కలిసి పూలమాలవేసి శాలువా తో సత్కరించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జుకంటీ రాజా గౌడ్, ఈ సందర్భంగా రాజగౌడ్ రాష్ట్రంలో గీతా కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు, ఈ సందర్భంగా చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఈత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



# మత్స్య సంపద అభివృద్ధి

## వివిధ గ్రామాల చెరువుల సమస్యల పరిష్కారం

**మహబూబ్నగర్ ( నేషనలిస్ట్ వాయిస్ జిల్లా రిపోర్టర్ )మే 12**

త్వరలోనే వాల్పోస్టర్ డిజైన్స్ మల్టీ కలర్స్ బ్రోచర్స్ కరపత్రాలు జిల్లాలో 16 మండలాలు మన ఊరు మన చెరువు కార్యక్రమాలకు చెరువుల సమస్యల పైన గ్రామ గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులను అధ్యక్షులను పలకరింపుతో ఆ గ్రామంలో ఉన్న సమస్యలను అక్కడున్న చెరువుల పరిస్థితిని సమన్వయం చేస్తూ మత్స్య సంపద మత్సకారుల అభివృద్ధి మస్యకారులను చైతన్యం చేస్తూ ముదిరాజులకు రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వంలో ఉన్న స్కిల్స్ డెవలప్మెంట్స్ మరియు పథకాల ద్వారా లావాదేవీలు చేపల నష్టాన్ని మరియు అందరికీ లాభాలు అవకాశం కల్పించే విధంగా?? చేపల సంపదని అభివృద్ధి చేస్తూ చేపల సంఘాల సభ్యులకు అందరికీ సమానం ఆర్థిక లావాదేవీలలో ముందుకు తీసుకురావాలని లక్ష్యంతో నా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది మరియు మహబూబ్నగర్ జిల్లాలో అన్ని మండలాలు అన్ని గ్రామాలకు చలో మత్స్య సహకార సంఘం కుల సంఘాల పలకరింపు కార్యక్రమానికి విజయవంతం చేద్దామని విజ్ఞప్తి చేశారు.



## ఎంబిసి జూనియర్ కళాశాల

## గత ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసింది

**మహబూబ్ నగర్ (నేషనలిస్ట్ వాయిస్ జిల్లా రిపోర్టర్ )మే 12**

మహబూబ్‌నగర్ నగరంలోని పురాతన ఎంబీసీ జూనియర్ కళాశాలలో ముడా నిధుల 18 లక్షలతో నిర్మించనున్న టాయిలెట్ నిర్మాణానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థల్లో కనీస మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం విద్యాసంస్థలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదని, విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఆయన ఆరోపించారు. ఈ విద్యాసంస్థ ద్వారా ఎంతో మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడ్డారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ కళాశాల నుంచి మరెంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల తరగతి గదులను ఎమ్మెల్యే పరిశీలించారు. కళాశాలలో ఉన్న వసతులను సౌకర్యాలను , మరియు కోర్సుల వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ పీకే తిమోతి, నాయకులు చిన్న రాజు, టైటర్ రాజేందర్, సామెల్ దాసరి, ఎంబీసీ చర్చ్ ఉపాధ్యక్షులు జాకబ్ డేవిడ్ స్టీవెన్ తదితరులు పాల్గొన్నారు.



## బోడ సునీతకు పిహెచ్‌డి ప్రదానం

**హైదరాబాద్( నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి) మే 12**

హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ నుంచి కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీని బోడ సునీతకు ప్రదానం చేశారు. ఆమె "పరిశ్రమ-నిర్దిష్ట ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ ఎన్‌హాన్స్‌మెంట్ కోసం డీప్ లెర్నింగ్-బేస్డ్ రికమండర్ ఫ్రేమ్‌వర్క్" అనే అంశంపై డాక్టర్. బి. క్రాంతి కిరణ్ మార్గ దర్శకత్వంలో తన పరిశోధనను నిర్వహించారు. బోడ సునీత వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం లింగ్య తండా గ్రామ నివాసి, ఆమె 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు మహబూబా బాద్ లోని తెలంగాణ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదివి, బిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్, వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ఆమె భారత ప్రభుత్వం నుండి ఎస్ టీ విద్యార్థులకు ఉన్నత విద్య కోసం జాతీయ ఫెలోషిప్‌కు కూడా ఎంపికైంది. ఆమె పరిశోధన పని పారిశ్రామిక భద్రతను మెరుగుపరచడానికి, ప్రమాదాలను నివారించడానికి మరియు కార్మికుల ఆరోగ్యాన్ని రక్షించడానికి మెషిన్ లెర్నింగ్ మరియు డీప్ లెర్నింగ్ వర్తింపజేయడంపై దృష్టి పెడుతుంది.



# పోషకభారతలపై అవగాహన

**చేగుంట మే 12( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )**

చేగుంట మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో కిశోర బాలికలకు భద్రత, పోషకాహారం పై అవగాహన సదస్సు నిర్వహించారు, ముఖ్యఅతిథిగా హాజరైన డిఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ... బాలికలు ఆత్మరక్షణ పద్ధతులు అలవర్చుకోవాలని సూచించారు, సరైన పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు అని తెలిపారు, వేడుకలో పలువురు పలువురు అధికారులు, కిశోర బాలికలు పాల్గొన్నారు



# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### అంతారం సర్పంచ్ పృథ్వీరాజ్

### చెరువు ముందల తండా సర్పంచ్( ఏ) రవీందర్ నాయక్

**( కుల్కచర్ల : నేషనలిస్ట్ వాయిస్ : మే : 13)**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అంతారం సర్పంచ్ పృథ్వీరాజ్, చెరువు ముందల తండా సర్పంచ్ (ఏ) రవీందర్ నాయక్ అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం గ్రామమునందు పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యము కొనుగోలు కేంద్రాన్ని ఎక్స్ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, జలీల్ భాయ్, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజా ప్రభుత్వం రైతాంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. రైతులకు ఇచ్చిన హామీల ప్రకారం వారు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి దగా పడొద్దని, వడ్లకు మద్దతు ధర క్వింటాలుకు రూ = 2389/దే కాకుండా సన్న వడ్లకు క్వింటాలుకు రూ= 500/లను అదనంగా బోనస్ రూపంలో చెల్లిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మే 20న దేశవ్యాప్త మెడికల్ షాపుల బంద్ డీజీకి సమ్మె నోటీసు అందజేత

**చేగుంట మే 12 ( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )**

మెదక్ జిల్లా, చేగుంట మండలం, తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ( డిసిఏ) నూతన డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించిన అవినాష్ మహంతి (ఐపీఎస్) ను మంగళవారం తెలంగాణ రాష్ట్రఫార్మసీ కౌన్సిల్ మెంబర్, తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ప్రధాన కార్యదర్శి, మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీ తొడుపునూరి రాజు ఆధ్వర్యంలో మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. డీసీఏ ప్రధాన కార్యాలయంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ ఫార్మసీల వల్ల కార్పొరేట్ సంస్థల భారీ డిస్కౌంట్ల వల్ల చిరు వ్యాపారులు, రిటైల్ మెడికల్ షాపుల యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం, అఖిల భారత ఔషధ విక్రేతల సంఘం ( ఏఐఓ సిడి) పిలుపు మేరకు మే 20వ తేదీ బుధవారం నిర్వహించనున్న దేశవ్యాప్త మెడికల్ షాపుల బంద్‌కు సంబంధించిన మెమోరండంను డీజీకి అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఆన్‌లైన్ మందుల విక్రయాలను అరికట్టాలని, రిటైలర్ల ప్రయోజనాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ జనరల్ అవినాష్ మహంతి.. రిటైలర్లు, హోల్‌సేలర్లకు క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తనను కలిసి తెలియజేయవచ్చని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.లి



# కిశోర బాలికల రక్షణకే స్నేహ సంఘాలు...

ఏర్గట్ల, మే 12 నేషనలిస్ట్ వాయిస్ (ప్రతినిధి)

ఏర్గట్ల: 13 నుంచి 18 ఏళ్ల లోపు వయసు ఉన్న ప్రతి కిశోర బాలిక రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్నేహ స్వయం సహాయక సంఘాల్లో తప్పనిసరిగా సభ్యులుగా చేరాలని ఏర్గట్ల మండల ఐకేపీ ఏపీఎం కుంట గంగాధర్ సూచించారు. మంగళవారం మండలంలోని తాళ్ల రాంపూర్ గ్రామంలో నిర్వహించిన స్నేహ సంఘాల సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కిశోర బాలికలకు రక్షణ, పౌష్టికాహారం, సాధికారత వంటి అంశాలపై సంపూర్ణ అవగాహన కల్పించడంతో పాటు వారి భవిష్యత్తుకు తగిన సహకారం అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ఐకేపీ ద్వారా ఈ ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేస్తోందని వివరించారు. ఇందులో భాగంగా జూన్ 10వ తేదీ వరకు ప్రత్యేక సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ?అనంతరం "నా అవసరాలు – నా సవాళ్లు" అనే అంశంపై బాలికలకు అవగాహన కల్పిస్తూ.. బాలికలు పౌష్టికాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, తమకు ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. చిన్నతనం నుంచే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సమాఖ్య ప్రతినిధులు అరుణ, రాణి, సునీత, వనిత, వీఓఏలు లలిత, నవనీత మరియు పలువురు కిశోర బాలికలు పాల్గొన్నారు.



# బట్టపూర్‌లో 'మన ఊరు - మన భద్రత' అవగాహన కార్యక్రమం...

నేషనలిస్ట్ వాయిస్ (ప్రతినిధి)

ఏర్గట్ల, మే 12 : మన ఊరు మన భద్రత మన బాధ్యత కార్యక్రమం లో భాగంగా ఏర్గట్ల మండలంలోని బట్టాపూర్ గ్రామపంచాయతీలో స్థానిక యువకులు గ్రామస్తులతో ఎస్సై శ్రీనివాస్ సమావేశం నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరాలు డిజిటల్ మోసాలు రోడ్డు భద్రత డ్రంక్ అండ్ డ్రైవ్ ఆన్లైన్ గేమ్స్ ఏపీకే ఫైల్స్ మోసాలు మైనర్ డ్రైవింగ్ లాంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ జాగ్రత్తగా ఉండాలని ఎస్సై సూచించారు ప్రయాణం చేసేటప్పుడు మందు సేవించరాదని మైనర్లకు వాహనం ఇవ్వరాదని ప్రయాణం చేసేటప్పుడు వాహనాల పత్రాలతో పాటు హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ మూడు దయానంద్ వీడిసి సభ్యులు మహిపాల్ రెడ్డి, గద్దల ముత్తెన్న, యుగేందర్,గ్రామస్తులు,యువకులు, హెడ్ కానిస్టేబుల్ సదసీవ్,కానిస్టేబుళ్లు వినయ్, సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



# ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ప్రారంభం...

ఏర్గట్ల, మే 12, నేషనలిస్ట్ వాయిస్ (ప్రతినిధి)

?ఏర్గట్ల : మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వేసవి శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కోలిపాక ఉపేందర్ రెడ్డి, మండల విద్యాధికారి ఆనంద్ రావు, పాఠశాల కో-ఆర్డినేటర్ మునిరోద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 11 నుండి 25 వరకు జరిగే ఈ శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత ఏడాది తరహాలోనే ఈ ఏడాది కూడా ఉపాధ్యాయుల పర్యవేక్షణలో వివిధ అంశాలపై పట్టు సాధించి, కొత్త మెళకువలు నేర్చుకోవాలని సూచించారు. ఎండల దృష్ట్యా తగు జాగ్రత్తలు తీసుకుంటూనే సమయాన్ని వృధా చేయకుండా తమలోని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం మండల ప్రత్యేకాధికారి శివరామకృష్ణ క్యాంప్‌ను సందర్శించి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు పాఠశాల తరపున నోట్ బుక్స్, పెన్నులు, స్పోర్ట్స్ మరియు డ్రాయింగ్ మెటీరియల్ పంపిణీ చేశారు. శిక్షణలో పాల్గొనే వారికి ప్రతిరోజూ అల్పాహారం అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వర్, సీఆర్పీ గంగాప్రసాద్, ఇన్‌స్ట్రక్టర్లు మహేష్, రాజ్ కుమార్ స్వేత తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్లపై సీఎం సమీక్ష రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

## నిర్లక్ష్యం సహించేది లేదు... కలెక్టర్లు ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలి....ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సంగారెడ్డి నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక, మే

రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోళ్లు , వరి ధాన్యం సేకరణ ప్రక్రియపై ముఖ్యమంత్రి మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహ రించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని ప్రభుత్వం ఏమాత్రం సహించబోదని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,తుమ్మల నాగేశ్వర్ రావు, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోలు కేంద్రాల పరిస్థితిని నిరంతరం పరిశీలించాలని సూచించారు. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం రవాణాకు అవసరమైన లారీలను ఒప్పందం మేరకు అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడానికీ వెనకాడవద్దని పేర్కొన్నారు. వాహనాల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ కమిషనర్ కు ఆదేశించారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సీఎం సూచించారు. గోదాముల కొరత ఉన్న ప్రాంతాల్లో రైతు బజార్లు, ఫంక్షన్ హాళ్లను తాత్కాలిక నిల్వ కేంద్రాలుగా వినియోగించాలని తెలిపారు.

మొక్కజొన్న పంట అధికంగా పండే జిల్లాల్లో కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. కొనుగోళ్ల పురోగతిపై ఎప్పటికప్పుడు సీఎస్‌కు నివేదికలు పంపాలని ఆదేశించారు. ధాన్యం లోడింగ్‌లో జాప్యం లేకుండా స్థానిక హమాలీలను గుర్తించి వినియోగించుకోవాలని, ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదులు అందేలా చర్యలు తీసుకోవాలని



సూచించారు. లారీల కొరత ఉన్న ప్రాంతాల్లో ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించాలని తెలిపారు. అకాల వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, శాశ్వత పరిష్కారాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికల ఆధారంగా రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక అధికారిని నియమించాలని ఆదేశించారు. ప్రతి రైస్ మిల్లు వద్ద ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించి పర్యవేక్షణ చేయాలని, మిషన్ మోడ్‌లో పనిచేస్తేనే సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సంగీత, వ్యవసాయ, పౌర సరఫరాలు, డీఆర్‌డీఓ, మార్క్‌ఫెడ్, మార్కెటింగ్, సహకార, రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమ్మె పోరాటానికి సిద్ధం కండి

## -సిఐటియు రాష్ట్ర యూనియన్ ఉపాధ్యక్షులు మేదరి సారయ్య పిలుపు

ద్వారకా నగర్ మే 12

దేశకార్మిక వర్గం మెడమీద కత్తిలా నాలుగు లేబర్ కోడ్స్ ను కేంద్రప్రభుత్వం తీసుకు వచ్చిందని కార్మికులు ఈ కోడ్స్ కు వ్యతిరేకంగా రద్దు అయ్యేంత వరకు పోరాడాలని కేంద్రప్రభుత్వం తీసువచ్చిన లేబర్ కోడ్స్ రూల్స్ కాపీలను ఆర్ జి-1 ఓసిపి-5 జీడీకే-2ఇ2ాా లో దగ్ధం చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మెదరి సారయ్య పాల్గొని మాట్లాడుతూ... పై విదంగా పిలుపునిచ్చారు 4 లేబరు కోడ్స్ అమలు జరిగితే ఉద్యోగ భద్రత ఉండదని హైర్-ఫైర్ సిస్టం వస్తుందని అంటే యజమానులకు అవసరమైనప్పుడు కార్మికులను తీసుకోవడం లేదంటే తొలగించడం జరుగుతుందని ఫిక్స్ టర్మ్ లేబర్ ను తీసుకోవడం అంటే 3 లేక 4 సం. పనిచేయుటకు అగ్రిమెంట్ చేసుకుని ఆ అగ్రిమెంట్ పూర్తి కాగానే వెళ్లిపోవడం లేదా ఆ కార్మికుడు అవసరమైతే మళ్లి కొత్త అగ్రిమెంట్ రాసుకోవడం జరుగుతుంది ఇలా కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని అన్నారు సమానపనికి సమాన వేతనం ఉండదని పీఎఫ్, గ్రాటివిటి,బోనస్,లీవ్ లు కనీస సౌకర్యాలు ఏమి ఉండవని వారు అన్నారు అందుకని భవిషత్ లో అనేక పోరాటాల తో పాటు సమ్మె పోరాటాలు ఉధృతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వంగల శివరాంరెడ్డి, అనబోయిన శంకర్, పుప్పాల శ్రీనివాసరావు, ఎస్కే గౌస్, ఈద వెంకటేశ్వర్లు, బొంతుల ప్రవీణ్, కొమ్ము




రమేష్, పి సమ్మయ్య, జనార్దన్, ఎష్ట్ర లక్ష్మణ్, సత్యనారాయణ, గోపి, రామ్మోహన్, చారి, అశోక్, లక్ష్మీ నారాయణ మరియు కార్మికులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు.. అరెస్టులో జాప్యం ఎందుకు?

## బీఆర్ఎస్ నేతల ధ్వజం.. ఏర్గట్లలో నిరసన

ఏర్గట్ల, మే 12 నేషనలిస్ట్ వాయిస్ ( ప్రతినిధి )

ఏర్గట్ల: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైనప్పటికీ, పోలీసులు ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడంపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఏర్గట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. మైనర్ బాలికలపై జరిగే అఘాయిత్యాల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరిం చాల్సిన పోలీసులు, ఈ కేసులో మాత్రం రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతున్నారని వారు విమర్శించారు. పోక్సో వంటి తీవ్రమైన కేసులో నిందితుడిని అరెస్టు చేయకపోవడంలో అంతర్యం ఏమిటని వారు నిలదీశారు. ?బాధిత కుటుంబం ఆత్మహత్య



చేసుకుంటామని హెచ్చరించే వరకు పోలీసులు కనీసం కేసు కూడా నమోదు చేయకపోవడం శోచనీయమని నాయకులు మండిపడ్డారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరోక్షంగా నిందితుడికి మద్దతు ఇస్తున్నట్లు కనిపిస్తోందని ఆరోపించారు. బాధితురాలి కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేయడం అత్యంత హేయమైన చర్య అని, ఆ కుటుంబానికి తక్షణమే ప్రభుత్వం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

చట్టం ఎవరికీ చుట్టం కాకూడదని, పదవులు లేదా రాజకీయ పరపతి చూసి వెనకడుగు వేయకుండా నిందితుడు భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని, అవసరమైతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మండల స్థాయి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్న ప్రముఖ సంఘ సేవకులు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్

కరీంనగర్ జిల్లా నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 12

కేంద్రంలో పావని నగర్ బొమ్మకల్ రోడ్డు శ్రీ పరంధామాశ్రమములో శ్రీ పంచముఖ హనుమాన్ పీఠము శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయాన్ని హనుమాన్ జయంతి సందర్భంగా దర్శించుకున్న ప్రముఖ సంఘ సేవకులు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ నేత గారు శ్రీ పంచముఖ హనుమాన్ ఆశీస్సులు అందరిపై ఉండాలని మన ప్రాంతమంతా పాడిపందాలతో సుఖ సంతోషాలతో వెలజిల్లాలని శ్రీ పంచముఖ హనుమాన్ దివ్య ఆశీస్సులు దివ్యకాంతి అందరిపై ఉండాలని భక్తి భావం ధైర్యం ఆంజనేయ స్వామి అనుగ్రహం అందరిపై ఉండాలని సుఖ సంతోషాలతో .ఆరోగ్య.



విజయాలు సాధించాలని . పంచముఖ ఆంజనేయ స్వామి దివ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు పూజ శ్రీశ్రీశ్రీ పరబ్రహ్మానందగిరి స్వాముల వారి చేతుల మీదుగా తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది స్వామివారు శ్రీ పంచముఖ హనుమాన్ పీఠం ద్వారా నాకు ప్రసాదము కొబ్బరికాయను బహుకరించడం జరిగింది ఆయన తెలిపారు ఓం శ్రీ రామ జయ రామ జయ జయ రామ అనే సంకీర్తన మారు మోగింది వారి రామ లక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి అని పేర్కొన్నారు వెంట హనుమాన్ మాలదరణ స్వాములు హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

# అన్నదానం.. మహాపుణ్యకార్యం

హైదరాబాద్, మే 12:

అన్నదానం.. మహా పుణ్యకార్యమని హిందూ స్మశానవాటిక ట్రస్ట్ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ అన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం కాచిగూడ హరాస్ పెంట లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో సాయి గిరిధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ ఆంజనేయస్వామికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజేందర్ పటేల్ గౌడ్ మాట్లాడుతూ.. అన్నదానంకు మించిన దానం లేదని, ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేస్తే వారు అందించే దీవెనలే మనకు శ్రీరామరక్ష అని అన్నారు. ప్రతి ఒక్కరు ఉన్నదాంట్లో ఎంతోకొంత అన్నదానం చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో హిందూ స్మశానవాటిక ట్రస్ట్ కోశాధికారి సాయి గిరిధర్, సి. నందకిషోర్ యాదవ్, బి. కృష్ణగౌడ్, సత్యనారాయణ, ఆలయ కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# కోయ బెబ్బులి సోయం గంగులు త్యాగాలు చిరస్మరణీయం

## -74వ వర్ధంతి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు నివాళి

**దమ్మపేట, మే 12, నేషనలిస్ట్ వాయిస్.**

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఆదివాసీ హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన కోయ బెబ్బులి సోయం గంగులు గారి 74వ వర్ధంతిని దమ్మపేట మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై సోయం గంగులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జమేదారు బంజర గ్రామానికి చెందిన సోయం గంగులు తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహానీ యుడని కొనియాడారు. దళ కమాండర్‌గా వ్యవహరిస్తూ రజాకార్లు, నిజాం నవాబు దమనకాండకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడారని తెలిపారు. 1948లో జరిగిన పోలీస్ కాల్పుల్లో అమరుడైన గంగులు ఆదివాసీ సమాజ గౌరవాన్ని నిలబెట్టిన వీరుడని పేర్కొన్నారు. "సోయం గంగులను 'దూ' అని పిలిచేవారు. కోయ భాషలో 'దూ' అంటే పెద్దపులి. ఆయన ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి ఆదివాసీ సమాజానికి స్ఫూర్తిదాయకం" అని అన్నారు. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం జీవితాన్ని అంకితం చేసిన అమర వీరుల త్యాగాలను నేటి తరాలు గుర్తుంచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సోయం వీరభద్రం, దొడ్డ రమేష్, శ్రీను, గాజుబోయిన ఏసుబాబు, ఆదివాసీ నాయకులు,



యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అంతటా సోయం గంగులు అమరత్వాన్ని స్మరిస్తూ నినాదాలు మార్మోగాయి.

# 5వ తరగతి నాన్ మైనారిటీ విద్యార్థుల ప్రవేశాల కోసం లక్కీ డిప్

**నారాయణఖేడ్ మే 12 నేషనలిస్ట్ వాయిస్**

ఖేడ్‌లోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ బాలుర విభాగం-1 లో ఈరోజు 5వ తరగతి నాన్ మైనారిటీ విద్యార్థుల ప్రవేశాల కోసం లక్కీ డిప్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ జి. రాములు సార్ ఆధ్వర్యంలో విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమానికి హెడ్ ఆఫీస్ నుండి ముఖ్య అతిథులుగా ఎంఎల్టీ కళాశాలల ఇన్‌చార్జ్ సుభాన్ సార్, డిస్ట్రిక్ట్ రీజినల్ లెవల్ కోఆర్డినేటర్ దివం బహుమతి మేడమ్ హాజరయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని లక్కీ డిప్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ మరియు 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే నాణ్యమైన విద్య ఎంతో అవసరమని అతిథులు పేర్కొన్నారు. చదువుతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం కూడా విద్యార్థుల విజయానికి కీలకమని తెలిపారు. అలాగే 5వ తరగతి మైనారిటీ విద్యార్థులతో పాటు ఇంటర్మీడియట్‌లో మైనారిటీ మరియు నాన్ మైనారిటీ సీఈసీ గ్రూప్ అడ్మిషన్ల కోసం తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో చదవడం ద్వారా ఉత్తమ విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, మంచి హాస్టల్ సౌకర్యాలు, డిజిటల్ లెర్నింగ్, క్రీడలు, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ వంటి అనేక ప్రయోజనాలు విద్యార్థులకు లభిస్తాయని వివరించారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. నేటి పోటీ ప్రపంచంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని కష్టపడి చదివితే డాక్టర్లు, ఇంజినీర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కావచ్చని ప్రోత్సహించారు. ప్రత్యేక అతిథులుగా విజిలెన్స్ అధికారులు ఎం.డి గౌస్ పాషా , జగదీశ్వర్ రెడ్డి సార్ హాజరయ్యారు. అలాగే 5వ వార్డు కౌన్సిలర్ మహేష్ సార్, బాలికల విభాగం ప్రిన్సిపాల్ మంజుల మేడమ్, కాలేజ్ కోఆర్డినేటర్ సంజీవ్ నాయక్, విఠల్ రెడ్డి, పీడీ సంతోష్, పీఈటీ అజీజ్, అనంత్ రాజ్ పాల్గొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపించి వారికి ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందించాలని అతిథులు సూచించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



# విద్యా, వైద్యం, ఉద్యోగ అవసరాలకు గ్రామీణ ప్రజలకు ఊరట

## -అశ్వారావుపేట--కొత్తగూడెం నూతన బస్ సర్వీస్ ప్రారంభం

**అశ్వారావుపేట, మే 12, నేషనలిస్ట్ వాయిస్.**

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా కొత్త బస్ సర్వీసులను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. మంగళవారం అశ్వారావుపేట బస్ డిపోలో కొత్తగూడెం--అశ్వారావుపేట నూతన బస్ సర్వీస్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పల్లె రవాణా వ్యవస్థకు ప్రాధాన్యం పెరిగిందని పేర్కొన్నారు. తన ప్రత్యేక కృషితో మండలంలోని గ్రామీణ ప్రజలకు జిల్లా కేంద్రానికి చేరుకునే సౌకర్యం మరింత సులభమైందన్నారు.

కొత్తగా ప్రారంభించిన ఈ బస్ సర్వీస్ అశ్వారావుపేట నుంచి ఉదయం 7:30 గంటలకు బయలుదేరి ములకలపల్లి, జగన్నాధ పురం, గండిముత్యాలమ్మ ఆలయ ప్రాంతం, రెడ్డిగూడెం, తిరుమలకుంట, వినాయకపురం మీదుగా ప్రయాణిస్తూ ఉదయం 9:40 గంటలకు కొత్తగూడెం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సాయంత్రం 4:30 గంటలకు కొత్తగూడెం నుంచి బయలుదేరి రాత్రి 6:20 గంటలకు అశ్వారావుపేటకు చేరుకోనుంది. అదేవిధంగా సత్తుపల్లి డిపో నుంచి భద్రాచలం వరకు మరో నూతన పల్లెవెలుగు బస్ సర్వీస్‌ను కూడా ప్రారంభించారు. ఈ సర్వీస్ ములకలపల్లి, పొగళ్లపల్లి, తిమ్మంపేట గ్రామాల మీదుగా భద్రాచలం చేరుకుని తిరిగి సత్తుపల్లికి ప్రయాణించనుంది. విద్య, వైద్యం, ఉద్యోగాలు, ప్రభుత్వ కార్యాలయాల అవసరాల కోసం గ్రామీణ ప్రజలు సులభంగా ప్రయాణించేందుకు ఈ కొత్త బస్ సర్వీసులు ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా



విద్యార్థులు, ఉద్యోగార్థులు, రోగులు మరియు సాధారణ ప్రయాణికులకు ఇవి ఎంతో ఉపయుక్తంగా మారనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్లు రాజ్యలక్ష్మి, లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ విజయతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,తిరుమల కుంట సర్పంచ కోర్స రాజేష్, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు లింకేజీ లో పెద్దపల్లి జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు

## -గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని

## -అడిషనల్ డిఆర్డిఓ బి.రవీందర్-డి పిఎం.వెంకటరమణయ్య

## సెర్ప్ సిబ్బంది అభినందించినజిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 12,నేషనలిస్ట్ వాయిస్**

స్వశక్తి సంఘాల బ్యాంకింగ్ కేజీ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా అత్యున్నత ప్రతిభ కనబరిచినందుగాను రాష్ట్రంలో స్వశక్తిసంఘాల లింకేజీలో పెద్దపల్లి జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. అందుకుగాను 07/05/2026 తేదీన హైదరాబాద్ ప్రజా భవన్ లో జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకు లింకేజీ అవార్డుల కార్యక్రమంలో పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖామాత్యులు దనసరి సీతక్క చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేయడం జరిగింది. ఈ అవార్డును పెద్దపల్లి జిల్లా పక్షాన హాజరైన గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, అడిషనల్ డిఆర్డిఓ బి రవీందర్,డి పిఎం వెంకట రమణయ్య తోపాటు చైతన్య జ్యోతి జిల్లా సమాఖ్య కార్యదర్శి జె.శోభ అందుకున్నారు.జిల్లాలో గత ఆర్థిక సంవత్సరం 2025-2026 కు గాను 7716 స్వయం సహాయక సంఘాలకు గాను 477.86 కోట్ల లక్ష్యాన్ని జిల్లాకు నిర్దేశించగా,అందుకుగాను 6851 స్వశక్తిసంఘాలకు 454.66 కోట్ల లక్ష్యాన్ని సాధించి రాష్ట్రస్థాయిలో స్వయం సహాయక సంఘాల కవరేజీలో మొదటి స్థానంలో నిలిచింది.స్వ శక్తి సంఘాలకు బ్యాంకులు కేజీని అందించి వారి ఆదాయ వృద్ధి మరింత మెరుగుపరచడానికి జిల్లాలోని సెర్ప్ సిబ్బంది అందరూ సమిష్టిగా కృషి చేసి సశక్తి సంఘాల లింకేజీలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపారు.అదేవిధంగా సంఘాల రీపేమెంట్ విషయంలో కూడా జిల్లా రాష్ట్రంలో కేవలం 0.85% ఎన్పీఏ ఉండడం వల్ల రిపేమెంట్లో కూడా అగ్రస్థానంలో నిలిచింది అదేవిధంగా గత ఆర్థిక సంవత్సరంలోనే స్త్రీ నిధి మహిళా బ్యాంకు ద్వారా కూడా సస శక్తి సంఘాలకు పెద్ద ఎత్తున లోన్ లిపించడం మరి మరియు రికవరీ చేయడంలో కూడా పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో అగ్రభాగాన నిలిచి స్త్రీనిధి జనరల్ బాడీ సమావేశంలో అవార్డులను అందుకోవడం జరిగింది.సెర్ప్ సిబ్బంది అందరూ సమిష్టిగా ఇదే స్ఫూర్తితో పనిచేసి పెద్దపల్లి జిల్లాను అన్ని అంశాలలో అగ్రభాగా న నిలపాలని ఈ సందర్భంగా సెర్ప్ సిబ్బంది అందరిని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష అభినందించారు.



# దళిత యువకుడి హత్య కేసు ఛేదన

## -ముగ్గురు నిందితుల అరెస్ట్ - టాటా జెస్ట్ కారు,మొబైల్ ఫోన్లు స్వాధీనం

## -గోదావరిఖని-టు టౌన్ పోలీసుల చాకచక్యంతో కేసు వేగంగా పరిష్కారం

## -కేసు త్వరితగతిన చేతనపై పై టూటౌన్ పోలీసుల ప్రశంసల జల్లు

**గోదావరిఖని మే 12**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గోదావరిఖని-టు టౌన్ పోలీసులు దళిత యువకుడు జూల వంశీ హత్య కేసును వేగంగా ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు గోదావరి ఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని -టుటౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావుతో కలిసి నిందితుల అరెస్ట్ వివరాలను వెల్లడించారు. ఈ కేసును గోదావరిఖని ఏసీపీ పర్యవేక్షణలో గోదావరిఖని-టు టౌన్ పోలీస్ స్టేషన్ పోలీసులు సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

ఈ కేసులో ఫిర్యాదుదారు సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జూల శంకరమ్మ తన కుమారుడు జూల వంశీ ఎస్సీ -- మాదిగ 29-ఏప్రిల్ 2026 తేదీన ఇంటి నుండి వెళ్లి కనిపించకుండా పోయాడని 01మే-2026న గోదావరిఖని-టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు మ్యాన్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు సీడీఆర్, మొబైల్ కాల్ వివరాలను పరిశీలించగా ఏ వన్ అలేఖ్య, ఎటు నీలం నవీన్, ఖ3 బుర్ర భాస్కర్‌లపై అనుమానం వ్యక్తమైంది.వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, ముగ్గురు కలిసి వంశీని హత్య చేసినట్లు ఒప్పుకున్నారని ఏసీపీ తెలిపారు.

**వివరాల్లోకి వెళితే...**

మృతుడు జూల వంశీ మరియు అలేఖ్య పదో తరగతి సమయంలో ప్రేమించుకున్నారు. అనంతరం అలేఖ్య, నీలం నవీన్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. అయితే 2025 ఫిబ్రవరిలో జరిగిన పదో తరగతి గెట్ టు గెదర్ కార్యక్రమం అనంతరం వంశీ,అలేఖ్య మొబైల్ నంబర్ తీసుకుని ప్రేమ పేరుతో తరచూ ఫోన్ కాల్స్,మెసేజ్‌లు చేస్తూ వేధింపులకు గురిచేశాడు. అంతేకాకుండా వంశీ మూడు సార్లు అలేఖ్య ఫ్లాట్‌కు వెళ్లి గొడవలకు దిగగా నీలం నవీన్ మరియు బుర్ర భాస్కర్ అక్కడికి చేరుకుని అతడిని మందలించి పంపించినట్లు విచారణలో వెల్లడైంది. ఈ విషయాలను అలేఖ్య తన భర్త నవీన్ మరియు భాస్కర్‌కు తెలియజేయడంతో ముగ్గురు కలిసి వంశీని హత్య చేయాలని కుట్ర పన్నారు.పథకం ప్రకారం అలేఖ్య, భాస్కర్ ఫోన్ చేసి వంశీని హైదరాబాద్‌కు రప్పించారు. 30-ఏప్రిల్-2026 తేదీన వంశీ ముందుగా అలేఖ్య ఫ్లాట్‌కు వెళ్లగా,అక్కడి నుండి ముగ్గురు కలిసి భాస్కర్‌కు చెందిన టాటా జెస్ట్ కారులో




అతని ఫ్లాట్‌కు వెళ్లారు. అదే సమయంలో నీలం నవీన్‌పై అనుమానం రాకుండా ఉండేందుకు తాను డ్యూటీకి వెళ్తున్నానని చెప్పినట్లు విచారణలో వెల్లడైంది.

తర్వాత భాస్కర్ తన ఫ్లాట్‌లో వంశీకి మద్యం తాగించి గొడవకు దిగాడు. అనంతరం ముందుగానే సిద్ధం చేసుకున్న కత్తితో వంశీ ఛాతి,మెడ భాగాల్లో విచక్షణారహితంగా పొడవడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. హత్య అనంతరం అలేఖ్య ఫోన్ ద్వారా నీలం నవీన్‌కు సమాచారం ఇవ్వగా, నవీన్ అక్కడికి చేరుకుని భాస్కర్‌తో కలిసి గదిలోని రక్తపు ఆనవాళ్లను లైజాల్‌తో శుభ్రం చేసినట్లు వెల్లడైంది. అనంతరం భాస్కర్, నవీన్ కలిసి మృతదేహాన్ని ప్లాస్టిక్ కవర్లు మరియు మ్యాట్‌లో చుట్టి కారులో ఉంచారు. తరువాత భాస్కర్ ఒక్కడే టాటా జెస్ట్ కారు నంబర్ టూ-07-ఖఎ-6753లో మృతదేహాన్ని మంథని మండలం గాడుదులగండి ప్రాంతానికి తీసుకెళ్లి రోడ్డు పక్కనున్న లోయలో పడవేసినట్లు నిందితులు ఒప్పుకున్నారని ఏసీపీ తెలిపారు. నిందితుల వద్ద నుండి ఒక టాటా జెస్ట్ కారు మరియు ఐదు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరపాలి

## విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడొద్దు -కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి : పస్క నర్సయ్య

**ఆలూర్ మే 12 నేషనలిస్ట్ వాయిస్**



దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ ఆరోపణలు బయటపడటం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ పస్క నర్సయ్య పేర్కొన్నారు. లక్షలాది మంది విద్యార్థులు ఎన్నో ఆశలు పెట్టుకుని సంవత్సరాల పాటు కష్టపడి చదివి పరీక్షలు రాస్తుంటే, కొందరి అక్రమాల కారణంగా వారి భవిష్యత్తు అనిశ్చితిలో పడటం దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం, సంబంధిత పరీక్షా సంస్థలు ఈ ఘటనపై పూర్తి స్థాయి పారదర్శక విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరీక్షా వ్యవస్థపై విద్యార్థులు, తల్లిదండ్రులు నమ్మకం కోల్పోయే పరిస్థితి రావడం దేశ విద్యా వ్యవస్థకు ప్రమాదకరమని హెచ్చరించారు. పేపర్ లీకేజీలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకురావాలని, పరీక్షల నిర్వహణలో సాంకేతిక భద్రతను మరింత బలోపేతం చేయాలని కోరారు. గతంలో జరిగిన ఇలాంటి ఘటనల నుంచి కేంద్ర ప్రభుత్వం గుణపాఠం నేర్చుకోకపోవడం వల్లే మళ్లీ ఈ పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రాధన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని పస్క నర్సయ్య డిమాండ్ చేశారు. విద్యార్థుల శ్రమను, వారి కలలను మోసం చేసే వారిని ఏ పరిస్థితుల్లోనూ విడిచిపెట్టకూడదని, విద్యా వ్యవస్థను కార్పొరేట్ మరియు మాఫియా శక్తుల చేతుల్లో పెట్టడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని విమర్శించారు.విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పస్క నర్సయ్య స్పష్టం చేశారు.

# సమాజ సేవలో నర్సుల త్యాగం మరువలేనిది బైండ్ల కృష్ణ

## - పగలు రాత్రి తేడా లేకుండా ప్రజలకు సేవలందిస్తున్నా ప్రతి నర్సు సమాజానికి ఆదర్శం

**నారాయణఖేడ్ మే 12 నేషనలిస్ట్ వాయిస్**

నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ సమక్షంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మన్ వై పండరి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు: బైండ్ల కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అఖిల్, న్యాల్‌కల్ మండల అధ్యక్షులు: నవీన్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆసుపత్రి నర్సులను శాలువాలతో సన్మానించి అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు: బైండ్ల కృష్ణ మాట్లాడుతూ.. నర్సులు వైద్య రంగానికి వెన్నెముకలాంటివారని, రోగుల ఆరోగ్య పరిరక్షణలో వారు అందిస్తున్న సేవలు అమూల్యమని కొనియాడారు. పగలు రాత్రి తేడా లేకుండా ప్రజలకు సేవ చేస్తున్న ప్రతి నర్సు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి నర్సులు విజయ కుమారి, లక్ష్మమ్మ,శంకరమ్మ మౌనిక, పుష్ప, వెంకట లక్ష్మీ ,సీనియర్ జర్నలిస్టులు విఠల్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎసిబి కి చిక్కిన పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్..

**(కొమరవెల్లి నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 12 )**

10 వేలు లంచం తీసుకుంటూ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ భర్త ఎసిబి అధికారులకు చిక్కారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఎసిబి అధికారుల కథనం ప్రకారం.. కొమురవెల్లి గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడి ప్లాట్‌లో గ్రామ పంచాయతీ వారు డ్రైనేజీ పైప్‌లైన్ వేశారుఆ పైప్‌లైన్‌ను అక్కడ నుంచి తొలగించాలనే అధికారిక పని కోసం పంచాయతీ కార్యదర్శి గడ్డం రాజు గౌడ్ పది వేల రూపాయల లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఎసిబిని ఆశ్రయించడంతో పక్కా ప్రణాళికతో అధికారులు పట్టుకున్నారు.సర్పంచ్ భర్త ద్వారా నగదు స్వీకరణ... సోమవారం సాయంత్రం 4.40 గంటల సమయంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే లంచం డబ్బులు తీసుకుంటుండగా అధికారులు దాడి చేశారు.పంచాయతీ కార్యదర్శి ఆదేశాల మేరకు సర్పంచ్ గొల్లపల్లి పద్మ భర్త గొల్లపల్లి అంజనేయులు.. ఆ పది వేల రూపాయలను స్వీకరించారు. ఎసిబి అధికారులు వారిద్దరినీ పట్టుకుని, లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.పంచాయతీ కార్యదర్శి ఆదేశాల మేరకు సర్పంచ్ గొల్లపల్లి పద్మ భర్త గొల్లపల్లి అంజనేయులు.. ఆ పది వేల రూపాయలను స్వీకరించారు. ఎసిబి అధికారులు వారిద్దరినీ పట్టుకుని, లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## కోనాపూర్ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ సమావేశం

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ మే 12 :**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజక వర్గం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని కోనాపూర్ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధానో పాధ్యాయులు చౌడారపు రాంప్రసాద్ ప్రభుత్వ పాఠశాలల్లో అంది స్తున్న సౌకర్యాలు, విద్యా ప్రమా ణాలపై తల్లి దండ్రులకు అవగాహన కల్పించారు. కోనాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 1వ,తరగతి నుంచి 10 వ, తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో బోధన కొనసాగు తోందని తెలిపారు.గత 15 సంవత్స రాలుగా పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నామని పేర్కొన్నారు. లర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్, ఫౌండేషన్ లర్నింగ్ అండ్ న్యూమరసీ విధానాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తున్నామని వివరించారు. పాఠశాల గ్రంథాలయంలో తెలుగు,హిందీ,ఆంగ్ల భాషల్లో వెయ్యికి పైగా పుస్తకాలు అందుబాటులో ఉన్నా యని తెలిపారు. ప్రతి నెల తల్లి దండ్రులతో సమావేశాలు నిర్వహిస్తూ విద్యార్థుల పురోగతిని వివరించు తున్నామని చెప్పారు. పాఠశాలకు స్వచ్ఛ హరిత విద్యాలయ ఫైవ్ స్టార్ రేటింగ్ లభించిందన్నారు. కృత్రిమ మేధస్సు ఆధారిత కంప్యూటర్ శిక్షణతో పాటు సైన్స్, గణిత ప్రయోగ శాలల ద్వారా విద్యా ర్థులకు ప్రాయోగిక విద్య అందిస్తు న్నామని తెలిపారు.ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాంలు,21 వస్తువులతో కూడిన కిట్, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, అభ్యాస దీపికలను ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు ఉదయం బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, రాగిజావా, మినరల్ వాటర్ సౌకర్యాలు కల్పిస్తు న్నామని తెలిపారు.ప్రతి సంవత్సరం రెండుసార్లు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాలు అందజేస్తున్నామని చెప్పారు. పదో తరగతి విద్యార్థులకు విషయ నిపుణులతో ప్రత్యేక సెమినార్లు నిర్వహిస్తున్నామని, బాలికలకు రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ పథకం ద్వారా



కరాటే శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సులు, సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని తెలి పారు. బ్యాంకు అధికారులతో ఆర్థిక అక్షరాస్యత తరగతులు కూడా నిర్వహిస్తు న్నామని చెప్పారు. విద్యార్థుల్లో పోటీ తత్వం పెంపొం దించేందుకు నాలుగు క్లబ్బులుగా విభజించి అంతర్గత పోటీలు నిర్వహిస్తు న్నామని వివరించారు.ఇదే సమయంలో రాజన్న సిరిసిల్ల,జగిత్యాల జిల్లాల్లో విద్యార్థులను చేర్పిస్తే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాల్లో నాన్-లోకల్ సమస్యలు తలెత్తే అవకాశం ఉండటంతో ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతాయని తల్లి దండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధర్మేందర్, భాస్కర్,క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అంజయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి లోని బాల సదన్ మరియు భరోసా కేంద్రం ఆకస్మిక తనిఖీ

**సంగారెడ్డి జిల్లా నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 12**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు బాల సదన్ మరియు భరోసా కేంద్రం నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు తనికి నిర్వహించటం జరిగినది. ఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు మాట్లాడుతూ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి సంరక్షణను తోడ్పడాలని అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తెలిపారు. వేసవికాలం దృష్ట్యా విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు, విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. చట్టాలపై అవగాహన పెంచుకోవాలి అని అన్నారు. భరోసా కేంద్రాన్ని సందర్శించే బాధితులకు న్యాయపరమైన విషయాలలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఎవరికైనా న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.




# సనాతన ధర్మం ప్రపంచంలో ప్రధాన మతంగా మారుతుంది

## అఖిల భారత ఇస్కోన్ ఉపాధ్యక్షులు హెచ్. జి. మహామాన్ ప్రభుజీ





**హైదరాబాద్, మే 12:**

పాశ్చాత్య దేశాలు తోపాటు అనేక దేశాలలో వేగంగా విస్తరిస్తున్న సనాతన ధర్మం భవిష్యత్తులో ప్రపంచంలో ప్రధాన మతంగా మారుతుందని అఖిల భారత ఇస్కోన్ ఉపాధ్యక్షులు హెచ్. జి. మహామాన్ ప్రభుజీ పేర్కొన్నారు. హైదరాబాద్, దూలపల్లి, డి.ఆర్.ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో విద్యార్థులకు గీత పారాయణం వేసవి శిక్షణ శిబిరం 11 రోజులపాటు ఇస్కోన్ కుకుట్ పల్లి ఆధ్వర్యంలో జరిగాయి. మంగళవారం స్కూల్ ప్రాంగణంలో గీత పారాయణం వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో హెచ్. జి. మహామాన్ ప్రభుజీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పవిత్ర భగవద్గీత మానవాళికి ఒక జీవనాధారంగా విస్తృతంగా పరిగణించబడుతుందని, ఎందుకంటే ఇది దైనందిన జీవితంలోని భావోద్వేగ, నైతిక మరియు ఆచరణాత్మక పోరాటాలను ఎదుర్కోవడానికి ఆచరణాత్మకమైన, శాశ్వతమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తూ, "ఆత్మసాక్షాత్కారానికి ఒక మార్గదర్శి"గా పనిచేస్తుందని తెలిపారు. భగవద్గీత కేవలం ఒక మత గ్రంథం మాత్రమే కాకుండా, నేటి సంక్లిష్ట ప్రపంచంలో వ్యక్తులు తమ జీవిత లక్ష్యాన్ని కనుగొనడానికి, ఒత్తిడిని నిర్వహించు కోవడానికి మరియు నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడే ఒక తాత్విక మార్గదర్శియని అన్నారు. భగవద్గీత విద్యార్థులకు ఏకాగ్రత, ఒత్తిడి నిర్వహణ మరియు కర్తవ్యం వంటి ముఖ్యమైన జీవిత పాఠాలను అందిస్తుందని, తద్వారా ఇది విద్యావిజయానికి మరియు వ్యక్తిగత ఎదుగుదలకు ఒక విలువైన మార్గదర్శిగా నిలుస్తుందని, కావున రోజు విద్యార్థులు భగవద్గీత పారాయణం చేయాలనీ కోరారు. డి.ఆర్.ఎస్.ఐ.ఎస్ డైరెక్టర్ అంజనీ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ భగవద్గీత సార్వత్రిక సత్యాల సిద్ధాంతం, అలాగే నైతిక మరియు ఆధ్యాత్మిక వికాసానికి సంబంధించిన గ్రంథం అని,

భగవద్గీతను పఠించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, తల్లితండ్రులు తమ పిల్లలకు భగవద్గీత ప్రాముఖ్యతను తెలియజేయాలి, ఎందుకంటే అది వారిలో ఆత్మపరిశీలన అలవాటును పెంపొందించడానికి మరియు జీవితం పట్ల ఆచరణాత్మక దృక్పథం వైపు వారిని నడిపించడానికి సహాయపడుతుందని అన్నారు. డి.ఆర్.ఎస్.ఐ.ఎస్ ప్రిన్సిపాల్ ఐ. వేణుగోపాల్ మాట్లాడుతూ భగవద్గీతలోని జ్ఞానం విద్యార్థి జీవితంలో నిజమైన వికాసానికి తోడ్పడుతున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని గత నాలుగు సంవత్సరాల నుండి డి.ఆర్.ఎస్.ఐ.ఎస్ లో గీత పఠనం వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇస్కోన్ కుకుట్ పల్లి అధ్యక్షులు మహా శిరింగ్ ప్రభుజీ మాట్లాడుతూ సానుకూల దృక్పథంతో సమతుల్య జీవితం గడపడం కోసం విద్యార్థులకు గత 38 సంవత్సరాలుగా గీత పఠనం శిక్షణ శిబిరాలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, డి.ఆర్.ఎస్.ఐ.ఎస్ లో 70 మంది ఉపాధ్యాయులు, వాలంటీర్ లతో దాదాపు 260 మంది విద్యార్థులకు గీత పఠనం తోపాటు శ్లోక పఠనం, కీర్తనలు పాడడం, వైదిక కథలు, సంస్కారం, నాటకాలు, సాంప్రదాయ నృత్యాలలో శిక్షణ ఇచ్చామని తెలిపారు. వందలాది మంది విద్యార్థులు హాజరైన ఈ కార్యక్రమానికి ధవళ్ చండే కో ఆర్డినేటర్ గా వ్యవహరించారు.

# కాషాయమయంగా కొండగట్టు దేవాలయం

**జగిత్యాల జిల్లా: మే 12**

హనుమాన్ పెద్ద జయంతి వేడుకలకు కొండగట్టు క్షేత్రం ముస్తాబైంది, ఈరోజు మంగళవారం జరగను న్న కొండగట్టు పెద్ద జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు హనుమాన్ భక్తులతో పాటు... దీక్షపరుల రాకతో కొండగట్టు పరిసరాల ప్రాంతాలు కాషాయమయంగా మారాయి వివిధ రాష్ట్రాల, జిల్లాల నుంచి వేలాదిగా తరలివస్తున్నారు జైశ్రీరామ్ నినాదాలతో మారుమోగుతుంది, జయంతి వేడుకల సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి తెల్లవారు జాము నుండే ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ప్రభుత్వం తరపున అధికార యంత్రాంగం అంజన్నకు పట్టు వస్త్రాలను సమర్పించ నుంది. అంజన్న నామ స్మరణతో కొండగట్టు పరిసరాలు మారు మోగుతున్నాయి. సోమవారం రాత్రి కొండగట్టు దేవాల యానికి చేరుకున్న కొందరు దూర ప్రాంతాల దీక్షపరులు అంజన్నకు ముడుపు లు ముట్టజెప్పి కళ్యా ణకట్ట భవనంలో మాలవిరమణ చేసి వెళ్తున్నారు. భారీగా తరలివస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుం డా జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. తాగునీరు, చలువ పందిళు ,, ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు, ట్రాఫిక్ నియంత్రణకు భారీగా పోలీసులను మోహరించారు.



# దాన్యం తరలింపు, కొనుగోళ్లలో నిర్లక్ష్యం, అన్నదాతల నిలువు దోపిడీ అరికట్టాలి

**-రైతు ప్రజా సంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి డిమాండ్. డిమాండ్ల సాధనకై 30న కరీంనగర్ లో రైతు మహా గర్జన**

**-కేంద్ర మంత్రి బండి సంజయ్ ని ఆహ్వానించిన రైతు ఐకాస**

**జమ్మికుంట, మే 12, నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రంలో మొక్క జొన్న, వరి దాన్యం కొనుగోళ్ళు, తరలింపు ప్రక్రియలో ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని రైతు ప్రజా సంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యల పై పోరాటమే లక్ష్యంగా ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, డిమాండ్ల సాధనకు రైతు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో

ఈ నెల 30న కరీంనగర్ లో భారీ ఎత్తున రాష్ట్ర వ్యాప్త రైతు మహాగర్జన సభను నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. రైతు గర్జన సమరభేరి సభకు

రావాలని కోరుతూ మంగళవారం కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను వారి నివాసంలో నాయకుల తో కలసి పోలాడి రామారావు ఆహ్వాన పత్రం అందజేయగా.. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ సభకు మద్దతు ప్రకటించి రామారావు తో కలిసి రైతు గర్జన గోడ ప్రతులను ఆవిష్కరించారు.

ఈ సందర్బంగా పోలాడి రామారావు మాట్లాడుతూ, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆరోపించారు.

పంటల కొనుగోళ్లు ప్రారంభించి నెల రోజులు గడుస్తున్నా నేటికీ నత్తనడకన సాగుతోందని విమర్శించారు. మద్దతు ధరతోపాటు ప్రభుత్వం ప్రకటించిన 500 రూ. బోనస్ ను అడిగితే రక రకాల కొర్రీలు పెడుతున్నారని, కొనుగోళ్లలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కమిషన్లకు కక్కుర్తి పడి ప్రైవేట్ వ్యక్తులకు మేలు చేసేందుకే పాలకులు ఇష్టానుసారంగా చేస్తున్నారని పోలాడి రామారావు ఆరోపించారు. కొనుగోలు కేంద్రంలో అన్నదాతల సమస్యలు పరిష్కరించాల్సిన కింది స్థాయి అధికారులే మామూళ్లకు కక్కుర్తి పడి రైతులను నిలువు దోపిడీకి గురి చేస్తున్నారన్నారు. అధికారులు, మిల్లర్లు కుమ్మక్కై తేమ, తాలు పేరుతో క్వింటాల్ కు 5 నుండి 8 కిలోలు కోత విధిస్తూ రైతులను



దోచుకుంటున్నారని మండి పడ్డారు. ఏ గ్రేడ్ దాన్యాన్ని కామన్ గ్రేడ్ క్రింద రైస్ మిల్లర్లు దిగుమతి చేసుకుంటున్నా అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటి అని అన్నారు. రైతులు దాన్యాన్ని ఎండ బెట్టే క్రమంలో ఎండలకు తాళ లేక రైతులు మృత్యు వాత పడటం కలచి వేసిందన్నారు.

కొనుగోలు సెంటర్లలో లారీలు,, హమాలీలు, గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలన్నారు. మిల్లుల వద్ద దాన్యం దిగుమతి ఆలస్యం చేయొద్దని అన్నారు. అన్ని రకాల పంటలకు 500 రూ. బోనస్ ను వెంటనే రైతుల అకౌంట్లలో జమ చేయాలన్నారు. రైతు భరోసా నిధులు విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి గా వైఫల్యం చెందిందన్నారు. పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా నిధులు యాసంగి ప్రారంభంలో ఇవ్వాల్సిన డబ్బులు యాసంగి పూర్తయినప్పటికి నేటికీ రైతుల అకౌంట్లలో పూర్తిగా జమ చేయక పోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో అవగతమవుతుందన్నారు. అన్నదాతలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న కరీంనగర్ లో రెండు లక్షల మందితో రాష్ట్ర స్థాయి రైతు మహాగర్జస సమర భేరి సభను నిర్వహించనున్న సభకు భారీ ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని పోలాడి రామారావు కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మోతె గంగారెడ్డి, మెరుగు సంపత్, ఎర్రబెల్లి సంపత్ రావు, పంజాల శ్రీనివాస్, రంగుభాస్కరాచారి, కేశవరెడ్డి, గౌతం రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వజనీన భారత నిర్మాణంలో ముస్లింల చెరగని ముద్ర ఒక చారిత్రక సాక్ష్యం

## -ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ ఉపాధ్యక్షుడు -జమాత్-ఎ-ఇస్లామీ హింద్,టెమ్రీస్ కౌన్సిలర్ హెచ్ఎంఎస్,జాతీయ కేంద్ర కార్యదర్శి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 12,నేషనలిస్ట్ వాయిస్**

భారతదేశ చరిత్ర అనేది కేవలం ఒక మతానికో,ఒక వర్గానికో పరిమితమైనది కాదు.ఇది అనేక సంస్కృతులు,విశ్వాసాలు మరియు జీవన విధానాల అద్భుత సంగమం.ఒక విశాలమైన నదిలో అనేక పాయలు కలిసినట్లుగా, భారతీయ అనే మహా ప్రవాహంలో ముస్లింల పాత్ర అత్యంత కీలకమైనది .ఆధ్యాత్మికత, సామాజిక న్యాయం,ఆర్థికాభివృద్ధి మరియు సాంస్కృతిక వికాసంలో ముస్లింలు చేసిన కృషి భారతదేశాన్ని నేడు మనం చూస్తున్న ఒక గొప్ప దేశంగా తీర్చిదిద్దింది.

### స్వచ్ఛంద అనుబంధం-సమానత్వ సందేశం

భారతదేశానికి ఇస్లాం ప్రవేశం ఏదో ఒక్క రాజకీయ సంఘటన వల్ల జరిగింది కాదు. 7వ శతాబ్దం నుంచే అరబ్ వ్యాపారుల ద్వారా మలబార్ తీరానికి ఇస్లాం పరిచయమైంది.వారు కేవలం వస్తువులనే కాదు,నైతిక విలువలను కూడా తీసుకువచ్చారు.కుల వివక్షతో నలిగిపోతున్న ఆనాటి సమాజంలో, ప్రతి'దేవుని ముందు అందరూ సమానమే' అన్న ఇస్లాం సందేశం సామాజిక గౌరవం కోసం వెతికే వారికి ఆశాకిరణంగా నిలిచింది.సూఫీ సంతులైన ఖ్వాజా మొయినుద్దీన్ చిష్తీ,నిజాముద్దీన్ ఔలియా,బందా నవాజ్ వంటి వారు ప్రేమ మరియు మానవత్వంతో ప్రజల హృదయాలను గెలుచుకున్నారు.వారి ఆధ్యాత్మిక కేంద్రాలు (ఖాన్ ఖాహులు) కులమతాలకు అతీతంగా అభాగ్యులకు ఆశ్రయాన్నిచ్చాయి.

### పాలనా దక్షత-వ్యవస్థల నిర్మాణం

ఢిల్లీ సుల్తానుల నుంచి మొఘల్ పాలకుల వరకు సాగిన కాలంలో భారతదేశం ఒక పటిష్టమైన రాజకీయ వ్యవస్థగా రూపాంతరం చెందింది. భూసర్వేలు, పన్నుల విధానం మరియు న్యాయ వ్యవస్థను సంస్థాగతం చేయడంలో ముస్లిం పాలకులు కీలక పాత్ర పోషించారు.అక్బర్ ప్రవేశపెట్టిన 'సుల్-ఎ-కుల్' (సర్వమత సహనం) విధానం భారతదేశ లౌకికవాదానికి పునాదులు వేసింది.ఇక ఔరంగజేబు వంటి పాలకుల విషయంలో ఉన్న అపోహలను తొలగించి,వారి రాజకీయ నిర్ణయాలను మతపరమైన కోణంలో కాకుండా సమకాలీన రాజకీయ పరిస్థితుల దృష్ట్యా అర్థం చేసుకోవాలని చరిత్రకారులు పేర్కొంటున్నారు. తన వ్యక్తిగత ఖర్చుల కోసం టోపీలు కుట్టడం, ఖురాన్ ప్రతులు రాయడం వంటి ఆయన నిరాడంబర జీవనం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం.

### ఆర్థిక విప్లవం - నగరాల అభివృద్ధి

మధ్యయుగ కాలంలో భారతదేశం ఆర్థికంగా పరిపుష్టి సాధించడంలో ముస్లింల పాత్ర మరువలేనిది. ఢిల్లీ, లాహోర్, అహ్మదాబాద్ వంటి నగరాలు అంతర్జాతీయ వాణిజ్య కేంద్రాలుగా విలసిల్లాయి. పర్షియా, మధ్య ఆసియా మరియు అరబ్ దేశాలతో సంబంధాలు బలపడటంతో భారతీయ వస్త్ర పరిశ్రమ, లోహ కళలు ప్రపంచ స్థాయి గుర్తింపు పొందాయి. ఇది కేవలం ఆర్థిక ప్రగతికే కాకుండా, కొత్త వృత్తుల ఉద్భవానికి, నగర జీవన శైలికి బాటలు వేసింది.

### గంగా-జమునీ తెహజీబ్ సంస్కృతుల మేళవింపు

హిందూ-ముస్లింల పరస్పర సహజీవనం వల్ల 'గంగా-జమునీ తెహజీబ్' అనే ఒక వినూత్న సంస్కృతి ఉద్భవించింది.దీనికి సజీవ సాక్ష్యం 'ఉర్దూ' భాష. హిందవీ, ఫార్సీ, అరబిక్ భాషల సంగమంగా పుట్టిన ఉర్దూ, భారతీయ సాహిత్యానికి కొత్త సొబగులు అద్దింది.కట్టడాల విషయానికొస్తే.తాజ్ మహల్, కుతుబ్ మినార్, చార్మినార్




వంటి కట్టడాలు నేటికీ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటుతున్నాయి.ఆహారపు అలవాట్లలో బిర్యానీ, హలీమ్, షీర్ ఖుర్మా వంటి రుచులు భారతీయ రుచిలో అంతర్భాగమయ్యాయి.

ముగింపుగా. భారతదేశ నిర్మాణం అనేది ఒక సమిష్టి కృషి. ఇందులో ముస్లింల భాగస్వామ్యం కేవలం మతపరమైనది కాదు, అది ఈ దేశపు మట్టిలో, గాలిలో, భాషలో మరియు రక్తంలో కలిసిపోయిన ఒక చారిత్రక వాస్తవం.ఈ సత్యాన్ని విశ్లేషణాత్మక దృష్టితో అర్థం చేసుకున్నప్పుడే భారతదేశం మరింత పటిష్టంగా మారుతుంది.

# కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు

## బండి సాయి భగీరథ ను వెంటనే అరెస్టు చేయాలి

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ జిల్లా కమిటీ

**ద్వారక నగర్ మే 12 నేషనలిస్ట్ వాయిస్**






మైనర్ బాలికకు బలవంతంగా డ్రగ్స్ తాగిపించి అత్యాచారం చేశాడని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ పై హైదరాబాద్ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఈనెల 8వ తేదీన పోక్సో కేసు నమోదు అయింది. ఈ కేసు నమోదయి మూడు రోజులు కావస్తున్న పోలీసులు ఇప్పటివరకు బండి భగీరథ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. పోక్సో కేసు నమోదైతే వెంటనే అమ్మాయి వాయిస్ ను జడ్జి ముందు రికార్డు చేయాలని, నేరారోపణ ఎదుర్కొంటున్న నిందితుడిని వెంటనే అరెస్టు చేసి విచారించాలని నిబంధనలు ఉన్నా పోలీసులు అటువంటి చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది. గతంలో కూడా బండి సాయి భగీరథ చదువుకుంటున్న కాలేజీలో విద్యార్థుల్ని ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేశాడని భౌతిక దాడులకు పాల్పడ్డాడని పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. అటువంటి ఘటనకు సంబంధించిన వీడియోలు ఫోటోలు సాక్షధారలుగా పెద్ద ఎత్తున వచ్చాయి. ఇప్పుడు మైనర్ బాలికను హత్యాచారం చేశాడని కేసు నమోదు అయింది. ఈ కేసు నుండి తప్పించుకోవడం కోసం బండి సాయిభగీరథ కరీంనగర్ లో సదరు బాలికపై హనీ ట్రాప్ చేసిందని కేసు పెట్టాడు. ఆరోపణలను చట్టం ముందు ధైర్యంగా ఎదుర్కోవడం చేతకాక ఇలాంటి కౌంటర్ కేసులు పెట్టడం దుర్మార్గం. బండి సంజయ్ అతని కుమారుడు భగీరథ తన ఆర్థిక, రాజకీయ, అంగ బలాన్ని ఉపయోగించి ఈ కేసును ఎలా అయినా మాఫీ చేయాలని తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నారు. సాక్షాత్తు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ తన కుమారుడిపై మైనర్ బాలికపై అత్యాచార ఆరోపణలు వస్తే స్వచ్ఛందంగా ఆ పదవికి రాజీనామా చేయాల్సింది పోయి అదొక రాజకీయ కుట్ర అని ప్రకటించడం తన బాధ్యతారాహిత్యాన్ని తెలియజేస్తుంది.బిల్కిస్ భానో అత్యాచార నిందితులను విడుదల చేయడానికి కేంద్ర ప్రభుత్వం సహకరించింది. వారు విడుదలయ్యాక బిజెపి నాయకులు సన్మానాలు కూడా చేశారు. మహిళలపై బాలికలపై అత్యాచారాలు చేసిన ఆశారాంబాపు, దేరాబాబా లాంటి అనేకమంది అత్యాచార నిందితులకు సంవత్సరాల తరబడి పెరోల్ ఇచ్చి కాపాడుతున్నారు. బిజెపి ప్రజా ప్రతినిధులు నాయకులపై ఇలాంటి ఆరోపణలు వస్తే కనీసం విచారణ కూడా చేయడం లేదు. ఇది బిజెపి పార్టీ చెప్పే "బేటి బచావో బేటి పడావో" అసలు నినాదాన్ని తేటతెల్లం చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం ఈ ఘటనపై వెంటనే స్పందించి అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. బాధిత మైనర్ బాలికకు రాష్ట్ర ప్రభుత్వం భద్రత ఇవ్వాలని, కేసును నిష్పక్షపాతంగా విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం హోంశాఖ సహాయ మంత్రి గా ఉన్న బండి సంజయ్ ను వెంటనే భర్త రఫ్ చేయాలి. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాము.

# కొనుగోళ్ల పై నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటాం




**-కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన పూర్తి చేసి వెంటనే రశీదులు ఇవ్వాలి**

**-స్థానిక హమాలీలను 100 శాతం వినియోగించి ఎక్కడా కొరత రాకుండా చూడాలి**

**-జిల్లా కలెక్టర్లు కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలి**

**-మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం రేవంత్**

**-పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 12,నేషనలిస్ట్ వాయిస్**

ధాన్యం,మొక్కజొన్న పంట కొనుగోళ్లపై నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను హెచ్చరించారు. మంగళవారం మొక్కజొన్న,ధాన్యం కొనుగోళ్ల పై సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,వాకిటి శ్రీహరి,దనసరి అనసూయ( సీతక్క),అడ్లూరి లక్ష్మణ్ కుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ఐడీఓసీ నుండి పాల్గొన్నారు.

### సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ

మొక్కజొన్న,ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.జిల్లాలో ఉన్న ప్రతి ప్రైవేట్ గోదామును అవసరమైతే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని, అవసరమైన అన్ని చట్టాలను వినియోగించి నిల్వ సదుపాయాలను పెంచాలని సూచించారు.కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్లను తాత్కాలిక షెడ్లుగా వినియోగించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీలు,ఉన్నత స్థాయి పోలీసు అధికారులు కొనుగోలు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, అవసరమైన వాహనాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలో స్థానిక హమాలీలను 100 శాతం వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలని,ఎక్కడా హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.హమాలీలు అధిక మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తే వారి లైసెన్సులను రద్దు చేయాలని,అవసరమైన పోలీసు సహకారం తీసుకోవాలని స్పష్టం చేశారు.కొన్ని చోట్ల ధాన్యం రైస్ మిల్లులకు చేరిన తర్వాత రైతులకు రశీదులు ఇస్తుండటం వల్ల కోతలు జరుగుతున్నాయని,ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ జరగ కూడదని సీఎం స్పష్టం చేశారు.కొనుగోలు కేంద్రా ల్లోనే నాణ్యత పరిశీలన అనంతరం రైతులకు వెంటనే రశీదులు ఇవ్వాలని,రైస్ మిల్లుల వద్ద ఎలాంటి కోతలు ఉండకూడదని ఆదేశించారు.పంట రవాణా కోసం ఖాళీగా ఉన్న అన్ని వాహనాలు, ట్రాక్టర్లు, డీసీఎంలను పూర్తిస్థాయిలో వినియోగించాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు.తడిసిన ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ప్రతి రైస్ మిల్లుకు కొనుగోళ్ల పర్యవేక్షణ కోసం సమర్థవంతమైన అధికారిని నియమించాలని,ఆయా అధికారులు ప్రతి రోజూ నివేదికలు పంపించాలని సీఎం ఆదేశించారు.కొనుగోళ్ల వ్యవహారంపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు సాధారణ విధానాన్ని విడిచి మిషన్ మోడ్‌లో పని చేయాలని,కేవలం కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలని సీఎం ఆదేశించారు.ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలను జిల్లా కలెక్టర్లు వెంటనే స్పందించి పరిష్కరించాలని సీఎం ఆదేశించారు.రిజాయిండర్లు క్రమం తప్పకుండా మీడియాకు పంపించాలని సూచించారు. తప్పుడు వార్తలను ఎదుర్కోవడంలో కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించాలని, ప్రతి రోజు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. కొనుగోళ్ల అంశాన్ని తేలికగా తీసుకునే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతిరోజూ వివిధ సమస్యలపై రైతులు రోడ్డెక్కుతున్న పరిస్థితి రావద్దని,రవాణా కోసం నిబంధనల ప్రకారం వాహనాలు ఇవ్వని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు.

### పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ

ఈ యాసంగి సీజన్‌లో తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించిందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించిందన్నారు.ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 25 లక్షల 78 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద 11 లక్షల 52 వేల టన్నుల ధాన్యం పెండింగ్‌లో ఉందన్నారు .రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపుల కోసం ఇప్పటివరకు రూ.3,873 కోట్లను బ్యాంకుల ద్వారా విడుదల చేసినట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల 68 లక్షల గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్లు హమాలీలు,రవాణా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు.క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే ఫీడ్‌బ్యాక్ అందేలా వ్యవస్థ ఉండాలని సూచించారు.ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ సంచులు,హమాలీలు,రవాణా వాహనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసు కోవాలని ఆదేశించారు.రైతులకు చెల్లింపులు వేగంగా జరిగేలా ట్యాబ్ ఎంట్రీలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ

యాసంగి సీజన్‌లో భారీగా మొక్కజొన్న దిగుబడి వచ్చిందని,రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్ల సజావుగా నిర్వహించాలని అన్నారు.ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం,మొక్కజొన్న తెలంగాణలోకి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు.అవసరమైన బందోబస్తు, విజిలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల సూచనలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ కొనుగోళ్ల వేగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు.

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మాట్లాడుతూ

రాష్ట్రంలో పెద్ద ఎత్తున మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు.రాబోయే ఒక నెల అత్యంత కీలకమని,రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగి,ఎకరానికి సగటున 25 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందన్నారు.మొక్కజొన్న కొనుగోళ్ల కోసం రాష్ట్ర మంత్రివర్గం రూ.4,178 కోట్లను ఆమోదించిందని తెలిపారు.ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా 8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరగగా, ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించిన తర్వాత ప్రైవేట్ వ్యాపారులు కూడా అధిక ధరలకు మరో 6 లక్షల టన్నులు కొనుగోలు చేసినట్లు తెలిపారు.మొత్తం 14 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల నిల్వ అవసరం ఉండగా ఇప్పటికే 10 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యాన్ని సిద్ధం చేసినట్లు చెప్పారు.అవసరమైన గన్నీ సంచులు అందుబాటులో ఉంచామని,అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా సరఫరాలో కొంత అంతరాయం ఉన్నప్పటికీ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రైతులు స్వయంగా గన్నీ సంచులు తీసుకువస్తే డీబీటీ ద్వారా చెల్లింపులు చేస్తున్నామని పేర్కొన్నారు.హమాలీలు,గన్నీ సంచులు,నిల్వ సామర్థ్యం అంశాలపై కలెక్టర్లతో నిరంతర సమన్వయం కొనసాగుతోందని తెలిపారు.హమాలీ చార్జీలను ఒక్కో సంచికి రూ. 8.50కు పెంచినట్లు చెప్పారు.అవసరమైన రవాణా వాహనాలను కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీసీఎస్ఓ శ్రీనాథ్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, డీఆర్డీఓ కాళిందిని, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ శ్రీకాంత్, ఆర్టీఓ రంగారావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆలూర్‌లో జనగణన హౌస్ హోల్డ్ సర్వేను పరిశీలించిన అడిషనల్ ఛార్జ్ ఆఫీసర్ నరేందర్

**ఆలూర్ మే 12 నేషనలిస్ట్ వాయిస్**

ఆలూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న జనగణన (జవఅంబం) హౌస్ హోల్డ్ సర్వే కార్యక్రమాన్ని మంగళవారం అడిషనల్ ఛార్జ్ ఆఫీసర్ నరేందర్ పరిశీలించారు. సర్వే నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎంఈఓ నరేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన జనగణన సర్వే అత్యంత కీలకమైందని, అధికారులు మరియు సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజలు కూడా సరైన వివరాలు అందించి సర్వేకు సహకరించాలని కోరారు.సర్వేలో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఇంటిని కవర్ చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో సర్వే విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు రాజేష్, శ్రీకాంత్,రాంప్రభూ తదితరులు పాలుగోన్నారు.



# జేబీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో హనుమాన్ దీక్షపరులకు పండ్లు,మజ్జిగ పంపిణీ..

## పాల్గొన్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్.

**కొడిమ్యాల:మే12(నేషనలిస్ట్ వాయిస్)**



కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి కమాన్ వద్ద మంగళవారం రోజున జేబీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ జోగినపల్లి భాస్కరరావు జ్ఞాపకార్థం వారి కుమారులు కొండగట్టుకు వచ్చే భక్తులకు స్వాములకు అరటి పండ్లు, మజ్జిగ ప్యాకెట్లను సమకూర్చగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అరటి పండ్లు, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించి స్వాములకు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో తిరుమలాపూర్ సింగిల్విండో చైర్మన్ పోలు రాజేందర్, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు,బారాస మండల అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జేబీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో హనుమాన్ దీక్షపరులకు పండ్లు,మజ్జిగ పంపిణీ..

## పాల్గొన్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్.

**కొడిమ్యాల:మే12(నేషనలిస్ట్ వాయిస్).**

కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి కమాన్ వద్ద మంగళవారం రోజున జేబీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ జోగినపల్లి భాస్కరరావు జ్ఞాపకార్థం వారి కుమారులు కొండగట్టుకు వచ్చే భక్తులకు స్వాములకు అరటి పండ్లు, మజ్జిగ ప్యాకెట్లను సమకూర్చగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అరటి పండ్లు, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించి స్వాములకు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో తిరుమలాపూర్ సింగిల్విండో చైర్మన్ పోలు రాజేందర్, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు,బారాస మండల అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి - ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 12 నేషనలిస్ట్ వాయిస్:**

జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో, జడ్పీహెచ్ఎస్ ధరూర్ క్యాంప్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల ప్రత్యేక శిక్షణా తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యుల సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పదవ తరగతిలో ఫెయిల్ అయినంత మాత్రాన నిరాశ నిస్పృహలకు లోను కావొద్దని, నేను కూడా పదవతరగతి పరీక్షల్లో రెండు సబ్జెక్టులు తప్పానని, ఉపాధ్యాయుల ప్రోద్బలంతో, ఆత్మవిశ్వాసంతో మళ్లీ పాస్ అయి, ఈ రోజు జనాలు అందరూ మెచ్చే వైద్యుడిగా, శాసనసభ్యుడిగా మీ ముందున్నానని తెలుపుతూ, పిల్లలందరూ ఈ శిక్షణా కార్యక్రమంలో ఆయా సబ్జెక్టులో ఉన్న మెళకువలు నేర్చుకొని, ఆత్మవిశ్వాసంతో పదవ తరగతి పరీక్షలు రాసి పాస్ అయి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆయన అన్నారు. జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇట్టి శిక్షణా కార్యక్రమం పదవతరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, పిల్లలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జగిత్యాల అర్బన్ మండల విద్యాధికారి చంద్రకళ, జగిత్యాల గ్రామీణ మండల విద్యాధికారి గంగాధర్, ధరూర్ క్యాంప్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్ నాథ్ రెడ్డి పాల్గొన్నారు.




# హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర, మే 12 నేషనలిస్ట్ వాయిస్:**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం మంగళవారం శ్రీ ఆంజనేయ స్వామికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ఈ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ పై పురోహితుల అక్షింతలు తల్లి ఆశీర్వచనం పలికారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

**దేవరకద్ర, మే 12 నేషనలిస్ట్ వాయిస్ :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు మంగళవారం రైతులు 125 క్వింటాళ్ల ధాన్యాన్ని విక్రయానికి తీసుకువచ్చారు. వీటికి అత్యధికంగా క్వింటాల్ కు రూ.2411 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.2100 ధర పలికింది. అలాగే 44 క్వింటాళ్ల హంస ధాన్యాన్ని రైతుల విక్రయానికి తీసుకువచ్చారు. వీటికి క్వింటాల్ కు అత్యధికంగా రూ.1801 ధర పలికింది. అలాగే అతి తక్కువగా 1701 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.




# 30 రోజుల ఉచిత వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం ప్రారంభం

**-ఘనంగా ప్రారంభించిన ఆర్జీ.1 జియం లలిత్ కుమార్**

**-హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మరియు**

**-కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో**

**గోదావరిఖని మే 12 నేషనలిస్ట్ వాయిస్**

గోదావరిఖని

జి.ఎం. కాలనీ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన 30 రోజుల వేసవి క్రికెట్ శిక్షణ శిబిరాన్ని మంగళవారం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ లలిత కుమార్ ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి భావంతులైన క్రీడాకారులను వెలికితీసేందుకు ఇటువంటి శిక్షణ శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని ఇందులో ఎంపికయిన వారికి కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆద్వర్యంలో సర్టిఫికెట్ కూడా ప్రదానోత్సవం జరుగుతుందని జియం గ పేర్కొన్నారు.

**కార్యక్రమ వివరాలు:**

శిక్షణ కాలం: మే 12 నుండి జూన్ 11 వరకు 30 రోజుల పాటు

వయోపరిమితి: 12 సంవత్సరాల నుండి 23 సంవత్సరాల లోపు విద్యార్థులు.

పాల్గొనేవారు: పెద్దపల్లి జిల్లా పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు.

కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆద్వర్యంలో మూడవ సంవత్సరం నిర్వహిస్తున్న ఈ క్రికెట్ క్రీడా శిక్షణ ద్వారా యువతకు వృత్తిపరమైన మెళకువలను నేర్పించడం ప్రధాన ఉద్దేశం.

ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పివో హనుమంత రావు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు కిరణ్ కుమార్ యాదవ్, కోచ్‌లు సుదేష్, రాజ్ కుమార్ శ్రీనాథ్, రవి, శేఖర్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన వారిని తదుపరి స్థాయి టోర్నమెంట్లకు ఎంపిక చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.



# బండి భగీరత్ ను తక్షణమే అరెస్టు చేయాలి

**-సిట్ వేయటం అంటేనే నిందితులను కాపాడటం.**

**-కేంద్ర మంత్రి పదవి నుండి బండి సంజయ్ ని భర్త రఫ్ చేయాలి.**

**-ఉద్యమం ఉధృతంగా కాకముందే నిందితులను కోర్టు ముందు ప్రవేశపెట్టాలి.**

**-ఈటీ నరసింహ సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి.**

**గోదావరిఖని మే 12 నేషనలిస్ట్ వాయిస్**

మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథును తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర నల్ల చొక్కాలు నల్ల చీరలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి ఈటి నరసింహ మాట్లాడుతూ బండి భగీరథ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి నాలుగు రోజులు గడుస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం అనేక అనుమానాలకు దారితీస్తుంది.

పోక్సో కేసులో నమోదైన 24 గంటల్లోనే నిందితులను అరెస్టు చేసి రిమాండ్ చేసినటువంటి చరిత్ర రాష్ట్ర పోలీస్ యంత్రాంగానికి ఉన్నది. ఉద్దేశపూర్వకంగానే బండి భగీరథను అరెస్టు చేయకుండా కాపాడుకునే ప్రయత్నంలో భాగంగానే అదుపులోకి తీసుకోకపోవడం ఇప్పుడు పరారీలో ఉన్నాడు. స్విచ్ ఆఫ్ వస్తుందని మాట్లాడటం దారుణం. బిజెపి నాయకులు ఇప్పటికే దేశవ్యాప్తంగా అనేక రేప్ కేసులలో ఇరుక్కొని శిక్షలు అనుభవిస్తున్నారు .నిస్సిగ్గు గా భారత మాతాకీ జై ,జై శ్రీ రామ్ నినాదాలు ఇస్తూ జైలు నుండి విడుదలైన నిందితులకు పూలమాలతో స్వాగతం పలకటం మహిళలను బాధితులను మరింత భయాందోళనకు గురి చేయడమే అని అన్నారు. డేరా బాబా, బ్రిజ భూషణ్ సింగ్, కుల్దీప్ సింగర్,నేడు మన రాష్ట్రంలో బండి భగీరథ లాంటి వాళ్లను కేంద్ర బిజెపి ప్రభుత్వం కాపాడుతున్నది. రేపిస్టులకు మద్దతుగా నిలబడుతున్నది. జాతీయ జెండాలతో అరెస్టు నిరసిస్తూ రోడ్ల మీదకు వచ్చి రేపిస్టులకు మద్దతుగా ర్యాలీలు తీసినటువంటి నీచమైన చరిత్ర బిజెపి కున్నది. కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ తనపై కుట్ర జరుగుతుందని తన బీసీ నాయకులు కష్టపడి ఎదిగానని మాట్లాడటం హాస్యాస్పదం. గతంలో బండి సంజయ్ కొడుకు అనేక కేసుల్లో ఇరుక్కున్నాడని ఆ సందర్భాల్లో తన కొడుకుకు బుద్ధి చెప్పాల్సింది పోయి తన కొడుకును వెనుకేసుకొని రావటం మూలంగానే ఈరోజు మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టడం జరిగింది.

బీసీల కోసం 56% రిజర్వేషన్ల కోసం విద్యా ఉద్యోగ రంగాల్లో సామాజిక న్యాయం కోసం ఏనాడు పార్లమెంటు లోపల పార్లమెంటు బయట లేదంటే ప్రధాన నరేంద్ర మోడీ దగ్గర బీసీల గురించి చర్చించని, మాట్లాడని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈరోజు ఈ ప్రకటన చేయడం అత్యంత సిగ్గుచేటైన విషయం. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మాట్లాడుతూ ఈ కేసు బండి సంజయ్ కి బిజెపి కి సంబంధం లేదని కేవలం కుటుంబ విషయం అని మాట్లాడటం మహిళల పట్ల వీరి దృక్పథం రేపిస్టులకు సహకరించే వీరి యొక్క దుర్మార్గమైన నీతి బయటపడిందని అన్నారు.

చిన్న చిన్న విషయాలకే అబద్దాలను కట్టు కథలను ప్రచారం చేసి కమ్యూనిస్టు ,కాంగ్రెస్ పైన విమర్శలు గుప్పించే నకిలీ దేశభక్తులు ఎందుకు ఇప్పుడు రోడ్లమీదకు వచ్చి రేపిస్టుకు ఉరిశిక్ష వేయాలని మాట్లాడటం లేదో సమాధానం చెప్పాలని అన్నారు.బండి భగీరథను 24 గంటల్లో అరెస్టు చేయకపోతే డిజిపి కార్యాలయం ముందు ఆందోళన కు దిగుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ప్రేమ్ పావని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఛాయాదేవి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్ జిల్లా కార్యవర్గ సభ్యులు జి చంద్రమోహన్ గౌడ్ నేర్లకంటి శ్రీకాంత్, కాంపల్లి శ్రీనివాస్ ,మహమ్మద్ సలీం ఖాన్, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు చెట్టు కింది శ్రీనివాస్ ,ఆరుట్ల రాజ్ కుమార్, సక్రిబాయి,బాలకృష్ణ, మహమూద్, సైఫ్, చైత్యన్య,అనిల్ కుమార్, నర్సింగ్ రావు, గౌస్, దశరథ్, భగత్ సింగ్,సుశాంత్, అరుణ్, ఫహీం, తదితరులు పాల్గొన్నారు.




# బండి భగీరత్ ను తక్షణమే అరెస్టు చేయాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 12,నేషనలిస్ట్ వాయిస్**

పెద్దపల్లి జిల్లా,రామగిరి మండల పరిధిలోని పన్నూరు గ్రామంలో వెలసిన అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.భక్తిశ్రద్ధల మధ్య జరిగిన ఈ వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చారు.ఈ వేడుకల్లో భాగంగా కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ప్రత్యేక అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

**విశేష పూజలు-భక్తి ప్రపత్తులు**

ఆలయానికి చేరుకున్న సర్పంచ్ శారద కుమారస్వామికి ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికింది.అనంతరం స్వామి వారికి అభిషేకాలు,ప్రత్యేక అర్చనలు నిర్వహించి మొక్కులు చెల్లించు కున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. "అభయాంజనేయ స్వామి ఆశీస్సులు మండల ప్రజలందరిపై ఉండాలని, కల్వచర్ల గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని" ఆకాంక్షించారు.గ్రామాల అభివృద్ధికి దైవచింతన, ఐకమత్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

**ఘన సన్మానం**

ఈ కార్యక్రమంలో మంథని సిఐ రాజు కూడా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా పన్నూరు సర్పంచ్ చిందం మహేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు కలిసి కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమార స్వామిని, సిఐ రాజుని శాలువాలతో ఘనంగా సన్మానించారు.వారి సేవా నిరతిని కొనియాడుతూ అభినందనలు తెలియజేశారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పన్నూరు సర్పంచ్ చిందం మహేష్,మంథని సిఐ రాజు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణమంతా భజనలు,హనుమాన్ చాలీసా పారాయణంతో మార్మోగింది.అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు.



# శ్రమ తగ్గింది..నగదు అందింది మధ్యవర్తిత్వం గెలిచింది..

**కేసముద్రం మే12 నేషనలిస్ట్ వాయిస్:**

కోర్టు కేసులంటే ఏళ్ల తరబడి తిరగాలి.. జేబులు ఖాళీ అవ్వాలి" అనే అపోహను మహబూబాబాద్ మధ్యవర్తిత్వ కేంద్రం పటాపంచలు చేస్తోంది. కేవలం కుటుంబ తగాదాలే కాదు,వేల రూపాయల నగదు వివాదాలను కూడా రాజీ మార్గంలో పరిష్కరిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. తాజాగా ఓ చిట్ ఫండ్ వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించి,బాధితురాలికి న్యాయం చేకూర్చింది.

**అసలేం జరిగింది?**

కేసముద్రం మండలానికి చెందిన పెరుమాల్ల రేణుక అనే మహిళ ఒక చిట్ ఫండ్ కంపెనీలో రూ. 3 లక్షల చిట్టీలో చేరారు.కొంతకాలం కిస్తీలు సక్రమంగా చెల్లించిన తర్వాత,సదరు కంపెనీ ఆ చిట్టీని అర్ధాంతరంగా నిలిపివేసింది.ఆమె కట్టిన రూ. 72 వేల మొత్తానికి కంపెనీ నిర్వాహకులు చెక్కులు ఇచ్చారు.కానీ,తీరా బ్యాంకుకు వెళ్తే ఖాతాలో డబ్బులు లేక ఆ చెక్కులు కాస్తా బౌన్స్ అయ్యాయి.

**కోర్టు వారంట్ నుంచి రాజీ మార్గం వరకు..**

న్యాయం కోసం రేణుక మహబూబాబాద్ మెజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించారు. నోటీసులు పంపినా నిర్వాహకులు కోర్టుకు హాజరుకాకపోవడంతో, న్యాయమూర్తి వారికి వారంట్ జారీ చేశారు.అయితే, ఈ వివాదాన్ని కోర్టు గడప దాటి బయటే పరిష్కరించుకునే అవకాశం ఉందని భావించిన న్యాయమూర్తి,కేసును మధ్యవర్తిత్వ కేంద్రానికి బదిలీ చేశారు.

**మధ్యవర్తుల చొరవ.. సుఖాంతమైన వివాదం**

మధ్యవర్తిత్వ కేంద్రంలోని శిక్షణ పొందిన న్యాయవాదులు ఇరు పక్షాలను కూర్చోబెట్టి కౌన్సెలింగ్ ఇచ్చారు. సుదీర్ఘ చర్చల అనంతరం, కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ తప్పించుకునేందుకు ఇరు వర్గాలు అంగీకరించాయి. చివరకు ఒప్పందం ప్రకారం.. చిట్ ఫండ్ నిర్వాహకులు రేణుకకు రూ. 60 వేల నగదును తిరిగి చెల్లించడంతో కేసు క్లోజ్ అయ్యింది.ఏళ్ల తరబడి సాగే న్యాయ పోరాటాల కంటే, మధ్యవర్తిత్వం ద్వారా చేసుకునే రాజీ ఇరు పక్షాలకు లాభదాయకమని ఈ కేసు నిరూపించింది. సమయం, డబ్బు ఆదా అవ్వడమే కాకుండా.. మనశ్శాంతి లభిస్తుందని మహబూబాబాద్ న్యాయ వర్గాలు పేర్కొంటున్నాయి. చిక్కుముడి పడ్డ వివాదాలకు మధ్యవర్తిత్వమే 'మార్గదర్శి' అని మరోసారి రుజువైంది.








# కోహ్లీ, ద్రావిడ్ సరసన శ్రేయాస్ అయ్యర్

ఐపీఎల్ లో కొన్ని జట్లపై కొందరు ఆటగాళ్లకు అదిరిపోయే రికార్డు ఉంటుంది. పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ కు ఢిల్లీ క్యాపిటల్స్ అంటే చాలా ఇష్టం అని మరోసారి నిరూపితమైంది. సోమవారం జరిగిన మ్యాచ్ లో శ్రేయాస్ చెలరేగి ఆడి ఒక అరుదైన ఎలైట్ లిస్ట్ లో చోటు సంపాదించాడు. గతంలో ఐపీఎల్ లెజెండ్స్ అయిన రాహుల్ ద్రావిడ్, విరాట్ కోహ్లీ మాత్రమే ఢిల్లీపై వరుసగా మూడు హాఫ్ సెంచరీలు చేసిన రికార్డు కలిగి ఉండగా, ఇప్పుడు శ్రేయాస్ కూడా వారి సరసన చేరాడు. శ్రేయస్ ఈ రికార్డు అందుకోవడంపై పంజాబ్ ఫ్యాన్స్ ఫుల్ హేపీగా ఉన్నారు. ఐపీఎల్ చరిత్రలో ఒకే టీమ్ పై వరుసగా మూడు సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు చేసిన వారి జాబితా పరిశీలిస్తే, రాహుల్ ద్రావిడ్ (రాజస్థాన్ రాయల్స్ తరపున, 2012-13 లో), విరాట్ కోహ్లీ (ఆర్సీబీ తరపున, 2012-13 , 2016-17 లో రెండు సార్లు), శ్రేయాస్ అయ్యర్ (పంజాబ్ కింగ్స్ తరపున, 2025-26 లో) ఉన్నారు. శ్రేయాస్ తన పాత ఫ్రాంచైజీ అయిన ఢిల్లీపై ఎప్పుడూ కంప్లీట్ కంట్రోల్ తో కనిపిస్తాడు. ఈ మ్యాచ్ లో కూడా 157.14 స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేసి అపోజిషన్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఢిల్లీపై అతని చివరి స్కోర్లు చూస్తే 54, 42, 18, 33 నాటౌట్, 53, 71 నాటౌట్, 59 నాటౌట్ గా ఉన్నాయి. దీన్ని బట్టి చూస్తే ఢిల్లీ బౌలర్లు శ్రేయాస్ ను అవుట్ చేయడానికి ఎంత కష్టపడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ధర్మశాల మైదానంలో పంజాబ్ కింగ్స్ కు ప్రియాన్ష్ ఆర్య అదిరిపోయే స్టార్ట్ ఇచ్చాడు. కేవలం మూడు ఓవర్లలోనే జట్టు స్కోరును 51 పరుగులకు తీసుకెళ్లాడు. అయితే మిడిల్ ఓవర్లలో ఢిల్లీ బౌలర్లు కట్టడి చేయాలని చూసినా శ్రేయాస్ అయ్యర్ తన అనుభవంతో ఇన్నింగ్స్ ను ముందుకు నడిపించాడు. అనవసరమైన రిస్క్ తీసుకోకుండా సింగిల్స్ తీస్తూనే, లూజ్ బంతులను బౌండరీలకు తరలించాడు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో గేర్ మార్చి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. కూపర్ కానోలీతో అతను నెలకొల్పిన 83 పరుగుల పార్టనర్ షిప్ మ్యాచ్ లో హైలైట్ గా నిలిచింది.ఒకవైపు వికెట్లు పడుతున్నా శ్రేయాస్ ఏమాత్రం ఒత్తిడికి లోను కాలేదు. మ్యాచ్ పరిస్థితికి తగ్గట్టుగా బ్యాటింగ్ చేస్తూ పంజాబ్ కు గౌరవప్రదమైన స్కోరును అందించాడు. ఢిల్లీ బౌలర్లు ప్లాన్ల మీద ప్లాన్లు వేసినా శ్రేయాస్ దగ్గర అన్నింటికీ సమాధానం చెప్పాడు. టాప్-2 రేసులో ఉండాలంటే ప్రతి మ్యాచ్ గెలవాల్సిన స్థితిలో పంజాబ్ కు తన కెప్టెన్ ఇలాంటి ఫామ్ లో ఉండటం పెద్ద ప్లస్ పాయింట్. ఢిల్లీపై అతని ట్రాక్ రికార్డ్ చూస్తుంటే భవిష్యత్తులో మరిన్ని రికార్డులు బద్దలు కొట్టడం ఖాయమనిపిస్తోంది.

# అక్షర్ పటేల్‌కు రూ. 12 లక్షల జరిమానా

ఐపీఎల్ 2026లో ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్‌కు చేదు అనుభవం ఎదురైంది. సోమవారం పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు అద్భుత విజయాన్ని అందుకున్నప్పటికీ, కెప్టెన్ అక్షర్ పటేల్‌పై బీసీసీఐ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. స్లో ఓవర్ రేట్ కారణంగా అతనికి భారీ జరిమానా విధించింది. నిర్ణీత సమయంలోగా ఓవర్లు పూర్తి చేయడంలో విఫలమైనందుకు అక్షర్ పటేల్‌కు రూ. 12 లక్షల ఫైన్ పడింది. ఈ సీజన్‌లో అక్షర్ ఇలా ఫైన్ కట్టడం ఇదే మొదటిసారి. ఈ జరిమానాతో అక్షర్ పటేల్ ఇప్పుడు ఐపీఎల్ 2026లో శిక్షకు గురైన ఇతర కెప్టెన్ల క్లబ్‌లో చేరిపోయాడు. అక్షర్ కంటే ముందు శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా, శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్ వంటి స్టార్ కెప్టెన్లు కూడా ఇదే స్లో ఓవర్ రేట్ కారణంగా జరిమానాలు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఇప్పటికే రెండుసార్లు ఈ తప్పు చేసి భారీ మూల్యం చెల్లించుకున్నాడు. అక్షర్ పటేల్‌కు ఇది మొదటి తప్పు కావడంతో నిబంధనల ప్రకారం కనీస శిక్ష అయిన రూ.12 లక్షలతో సరిపెట్టారు. ఒకవైపు జరిమానా పడినా, మరోవైపు జట్టును గెలిపించిన ఆనందంలో అక్షర్ ఉన్నాడు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో ఢిల్లీకి గెలుపు అనివార్యమైన తరుణంలో అక్షర్ పటేల్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ సీజన్‌లో వరుసగా విఫలమవుతున్న అక్షర్, కీలక సమయంలో 56 పరుగుల అద్భుత హాఫ్ సెంచరీతో మెరిశాడు. అంతకుముందు ఆడిన మ్యాచ్‌లలో కనీసం రెండంకెల స్కోరు చేయడానికి ఇబ్బంది పడ్డ అక్షర్, ఒకేసారి 50 ప్లస్ స్కోరు సాధించి విమర్శకుల నోళ్లు మూయించాడు.ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది. 211 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్, మరో ఓవర్ మిగిలి ఉండగానే 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. 3 వికెట్ల తేడాతో విజయం సాధించిన ఢిల్లీ, పాయింట్ల పట్టికలో ఎగబాకి ప్లేఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. పంజాబ్ ఓటమి ఆ జట్టు ప్లేఆఫ్స్ ఆశలను దెబ్బతీయగా, ఢిల్లీ క్యాపిటల్స్ మాత్రం ఇప్పుడు రేసులోకి దూసుకొచ్చింది.

# మరో వివాదంలో షాహీన్ షా అఫ్రిది

పాకిస్థాన్ పేసర్ షాహీన్ షా అఫ్రిది మరో వివాదంలో చిక్కుకున్నాడు. రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా బంగ్లాదేశ్‌తో ఢాకా వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్‌లో షాహీన్ అఫ్రిది బాల్ టాంపరింగ్‌కు ప్రయత్నిస్తూ టీవీ కెమెరాలకు చిక్కాడు. బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్ సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకుంది. బౌలింగ్ చేసే సమయంలో అఫ్రిది.. బంతిని తన షూస్ కింద వేసి బలంగా నొక్కే ప్రయత్నం చేశాడు. ఈ విషయాన్ని గమనించిన అంపైర్ వెంటనే బంతిని చెక్ చేసి.. ఆకారం దెబ్బతినకపోవడంతో బౌలింగ్‌కు అనుమతిచ్చాడు. దాంతో అఫ్రిది ఆ ఓవర్‌ను పూర్తి చేశాడు. అయితే ఈ వీడియో నెట్టింట వైరల్ కాగా.. అఫ్రిదిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బాల్ టాంపరింగ్‌కు ప్రయత్నించిన అతనిపై మ్యాచ్ రిఫరీ చర్యలు తీసుకునే అవకాశం ఉంది. పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ఫకార్ జమాన్ బాల్ టాంపరింగ్‌కు ప్రయత్నించి దొరికిపోయాడు. అతనిపై నిర్వాహకులు భారీ జరిమానా విధించారు. ఈ ఘటనను మరిచిపోకముందే మరో పాక్ ఆటగాడు బాల్ టాంపరింగ్‌కు యత్నించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ విజయం దిశగా సాగుతోంది. 268 పరుగుల లక్ష్యంతో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన పాకిస్థాన్ 121 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. క్రీజులో సౌద్ షకీల్, మహమ్మద్ రిజ్వాన్ ఉన్నారు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 413 పరుగుల భారీ స్కోర్ చేసింది. కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ షాంటో (101), మోమినుల్ హక్ (91), ముష్ఫికర్ రహీమ్ (71) రాణించారు. పాకిస్థాన్ బౌలింగ్‌లో మహ్మద్ అబ్బాస్(5/92) ఐదు వికెట్లు తీయగా.. షాహీన్ షా అఫ్రిది 3 వికెట్లు పడగొట్టాడు. అనంతరం పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 386 పరుగులకు ఆలౌటైంది. ఇమామ్-ఉల్-హక్ (120), అబ్దుల్లా ఫజల్ (120) శతకాలతో రాణించారు. 27 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాదేశ్ 240/9 స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. నజ్ముల్ హుస్సేన్ షాంటో (87), మోమినుల్ హక్ (56) రాణించారు.






# టిమ్ డేవిడ్‌కు భారీ జరిమానా..

ఐపీఎల్ లో గెలుపోటములు సహజమే అయినా, ఆటగాళ్ల ప్రవర్తన అనేది చాలా ముఖ్యం. ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగిన మ్యాచ్ లో ఆర్సీబీ ప్లేయర్ టిమ్ డేవిడ్ హద్దులు దాటి ప్రవర్తించాడు. ఈ మ్యాచ్ లో అతను డకౌట్ అయినప్పటికీ, డగౌట్ లో కూర్చుని తన టీమ్ ను ఉత్సాహపరిచాడు. అయితే మ్యాచ్ ముగిసిన తర్వాత అతను చేసిన ఒక అభ్యంతరకరమైన సైగ కెమెరాలకు చిక్కింది. గతంలో ముంబై ఇండియన్స్ కు ఆడిన డేవిడ్, ఇప్పుడు అదే టీమ్ పై గెలిచిన జోష్ లో తన ఫీలింగ్స్ ను కంట్రోల్ చేసుకోలేకపోయాడు. టిమ్ డేవిడ్ ప్రవర్తన ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.6ను ఉల్లంఘించినట్లు మ్యాచ్ రిఫరీ అమిత్ శర్మ నిర్ధారించారు. ఇది అశ్లీలమైన లేదా అభ్యంతరకరమైన సైగగా పరిగణిస్తూ, అతని మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా వేశారు. టిమ్ డేవిడ్ కూడా తన తప్పును ఒప్పుకోవడంతో వివాదం సర్దుమణిగింది. కానీ స్టార్ ఆటగాళ్లు ఇలాంటి పనులు చేయడం ఫ్యాన్స్ ను కాస్త నిరాశకు గురిచేసింది.ఈ మ్యాచ్ ఆద్యంతం నరాలు తెగే ఉత్కంఠతో సాగింది. మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ 166 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఆర్సీబీకి ఆరంభంలోనే షాక్ తగిలింది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సున్నాకే వెనుదిరగగా, దేవదత్ పడిక్కల్ 12 పరుగులకే అవుట్ అయ్యాడు. కెప్టెన్ రజత్ పాటిదార్ కూడా 8 పరుగులకే వెనుదిరగడంతో ఆర్సీబీ 39 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో కృనాల్ పాండ్యా ఇన్నింగ్స్ ను చక్కదిద్దాడు. క్రాంప్స్ (కండరాలు పట్టేయడం) ఇబ్బంది పెడుతున్నా లెక్కచేయకుండా 46 బంతుల్లో 5 సిక్సర్లు, 4 ఫోర్లతో 73 పరుగులు చేసి జట్టును విజయానికి దగ్గరగా తీసుకెళ్లాడు. బౌలింగ్ లో 4 వికెట్లు తీసి ముంబైని దెబ్బకొట్టిన భువనేశ్వర్ కుమార్, బ్యాటింగ్ లోనూ మెరిశాడు. ఆఖరి ఓవర్లో విజయానికి 15 పరుగులు కావాల్సిన సమయంలో భువీ ఒక సిక్సర్ బాది ఒత్తిడి తగ్గించాడు. చివరి బంతికి రెండు పరుగులు అవసరం కాగా, ఆర్సీబీ ఆ పరుగులు తీసి థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేసింది. ముంబై బౌలర్లలో కార్బిన్ బాష్ 4 వికెట్లతో చెలరేగినా ఫలితం లేకపోయింది. ఈ విజయంతో ఆర్సీబీ 14 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లగా, డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ లీగ్ నుంచి నిష్క్రమించింది. మ్యాచ్ 18వ ఓవర్లో నమన్ ధీర్, తిలక్ వర్మ మధ్య జరిగిన మిస్ కమ్యూనికేషన్ వల్ల కృనాల్ పాండ్యా ఇచ్చిన క్యాచ్ మిస్ అయింది. ఆ ఛాన్స్ ను వాడుకున్న కృనాల్ వరుస సిక్సర్లతో మ్యాచ్ ను మలుపు తిప్పాడు. చివర్లో టిమ్ డేవిడ్ సున్నాకే అవుట్ అయినా, భువీ ఫినిషింగ్ టచ్ తో బెంగళూరు గెలిచింది. ఓవరాల్ గా ఈ మ్యాచ్ ఒక రోలర్ కోస్టర్ రైడ్ లా సాగింది. ఇటు ఆట పరంగా, అటు వివాదాల పరంగా ఈ సండే మ్యాచ్ క్రికెట్ లవర్స్ కు మంచి మసాలా అందించింది.

# బుమ్రాను విలన్‌గా చిత్రీకరించడం సరికాదు టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్

ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ ప్రదర్శన అత్యంత నిరాశజనకంగా సాగుతోంది. ఇప్పటికే ఆ జట్టు వరుస పరాజయాలతో ప్లేఆఫ్స్ రేసు నుంచి అధికారికంగా నిష్క్రమించింది. ఈ వైఫల్యానికి ప్రధాన కారణం ఆ జట్టు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఫామ్‌లో లేకపోవడమేనని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ స్పిన్నర్, ముంబై మాజీ కెప్టెన్ హర్భజన్ సింగ్ రంగంలోకి దిగి జస్ప్రీత్ బుమ్రాకు అండగా నిలిచాడు. ఈ సీజన్ పతనానికి బుమ్రాను విలన్‌గా చిత్రీకరించడం సరికాదని భజ్జీ తేల్చి చెప్పాడు.ఈ సీజన్‌లో బుమ్రా బౌలింగ్ గణాంకాలు పరిశీలిస్తే.. ఆయన స్థాయికి ఇవి ఏమాత్రం సరిపోవు. ఆడిన 11 మ్యాచ్‌ల్లో బుమ్రా కేవలం 3 వికెట్లు మాత్రమే తీయగలిగాడు. 116.53 సగటుతో పరుగులు సమర్పించుకోవడం బుమ్రా కెరీర్‌లోనే అత్యంత పేలవమైన ప్రదర్శనగా చెప్పవచ్చు. అయితే ఆదివారం ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో బుమ్రా వికెట్లు తీయకపోయినా.. 19వ ఓవర్‌లో కేవలం కొద్ది పరుగులు మాత్రమే ఇచ్చి మ్యాచ్‌ను ఉత్కంఠభరితంగా మార్చారని హర్భజన్ సింగ్ గుర్తు చేశాడు. కేవలం ఒక్క బౌలర్‌పైనే అతిగా ఆధారపడటం ముంబై ఇండియన్స్‌కు చేటు చేస్తోందని ఆయన విశ్లేషించాడు. ముంబై జట్టులోని ఇతర బౌలర్ల వైఫల్యాన్ని హర్భజన్ ఎండగట్టాడు. “జస్ప్రీత్ బుమ్రా మ్యాచ్ విన్నర్ అనడంలో సందేహం లేదు, కానీ జట్టు మొత్తం ఆయన భుజాలపైనే ఆధారపడటం సరైన పద్ధతి కాదు. ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్, హార్దిక్ పాండ్యా వంటి సీనియర్ బౌలర్లలో ప్రస్తుతం ఆత్మవిశ్వాసం పూర్తిగా లోపించింది. అలాగే జట్టులో నాణ్యమైన భారతీయ స్పిన్నర్లు లేకపోవడం ముంబైకి పెద్ద మైనస్‌గా మారింది. గతంలో హర్భజన్, ప్రజ్ఞాన్ ఓజా వంటి స్పిన్నర్లు ఉండేవారు, కానీ ఇప్పుడు ఆ స్థాయిలో ప్రభావం చూపే స్పిన్నర్ ఒక్కరు కూడా లేరు” అని భజ్జీ పేర్కొన్నాడు.ముంబై ఇండియన్స్ ఆటగాళ్ల బాడీ లాంగ్వేజ్ పై కూడా హర్భజన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. తాను పదేళ్ల పాటు ఈ జట్టులో భాగంగా ఉన్నానని, గతంలో జట్టు వరుసగా ఐదు మ్యాచ్‌లు ఓడిపోయినప్పుడు కూడా మైదానంలో పోరాట పటిమ కనిపించేదని చెప్పాడు. కానీ ప్రస్తుత జట్టులో ఆ కసి, ఆత్మవిశ్వాసం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరో ఒకరు నాయకత్వ బాధ్యత తీసుకుని, గతంలో జరిగిన పరాజయాలను మర్చిపోయి జట్టును ముందుకు నడిపించాల్సిన అవసరం ఉందని హర్భజన్ సింగ్ స్పష్టం చేశాడు.







# కమల్-రజనీ మూవీలో త్రిష

తమిళనాడులో ఎన్నికల సందడి మొదలు... గత కొన్ని రోజులుగా త్రిష పేరు మార్మోగిపోతోంది. ముఖ్యమంత్రిగా తమిళ సూపర్‌స్టార్ విజయ్ ప్రమాణ స్వీకారోత్సవంలోనూ త్రిష ప్రధాన ఆకర్షణగా నిలిచారు. తమిళనాడు రాజకీయాల్లోకి ఆమె కూడా ప్రవేశిస్తారన్న ప్రచారం సామాజిక మాధ్యమాల్లో మొదలైంది. అయితే ఆమె వరుస సినిమాలతో సందడి చేయబోతోంది. మరోవైపు కొత్త ప్రాజెక్టుల విషయంలోనూ ఆమె పేరు బలంగా వినిపిస్తోంది. రజనీకాంత్, కమల్‌హాసన్ కలిసి చేయనున్న సినిమాలోనూ త్రిష కథానాయికగా నటించనున్నట్టు సమాచారం. నాలుగున్నర దశాబ్దాల తర్వాత రజనీకాంత్, కమల్‌హాసన్ కలిసి ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆ సినిమాలోనే త్రిష ఓ కథానాయికగా నటించనున్నట్టు తెలుస్తోంది. అదే నిజమైతే ఈ కలయిక మరింత ప్రత్యేకం కానుంది. దీనిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన అనంతరం ఇన్‌స్టాలో ఓ పోస్ట్‌ని పంచుకున్నారు త్రిష. ప్రేమ ఎప్పుడూ గట్టిగానే వినిపిస్తుంది... అనే వ్యాఖ్యని జోడిస్తూ, తన ముస్తాబు వెనకున్న తన బృందానికి కృతజ్ఞతలు చెప్పింది.


# విడాకుల జాబితాలో మరో నటి భర్తను అన్ ఫాలో చేసిన మౌనీరాయ్

నటి మౌనీరాయ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక వార్త కొన్ని రోజులుగా నెట్టింట వైరల్ అవుతోంది. భర్త సూరజ్ నంబియార్‌తో ఆమె విడిపోతున్నట్లు నెట్టింట ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ వార్తలకు బలం చేకూర్చేలా ఇన్‌స్టాగ్రామ్‌లో వీరిద్దరూ ఒకరికొకరు అన్‌ఫాలో చేసుకున్నారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మౌనీ రాయ్ తనకు సంబంధించిన విషయాలను పంచుకుంటూ టూర్స్ ఫొటోలను షేర్ చేస్తుంటారు. కొన్ని రోజులుగా భర్తతో ఉన్న ఫొటోలు పోస్ట్ చేయలేదు. మరోవైపు సూరజ్ నంబియార్ ఇన్‌స్టాలో పెళ్లి ఫొటోలు కూడా కనిపించడం లేదు. అలాగే రూమర్స్‌ను ఇద్దరూ ఖండించకపోవడంతో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. 2022 జనవరిలో తన ప్రియుడు సూరజ్ నంబియార్‌ను మౌనీరాయ్ గోవాలో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. సినిమాల విషయానికొస్తే.. మౌనీరాయ్ 'విశ్వంభర'లో ఓ స్పెషల్ సాంగ్ చేసినట్లు సమాచారం. చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. చిరంజీవి సూపర్ హిట్ సినిమా 'ఖైదీ'లోని రగులుతోంది మొగలిపొద.. పాట రీమేక్‌కు మౌనీరాయ్‌తో కలిసి చిరు మరోసారి మెస్మరైజ్ చేయనున్నట్లు తెలుస్తోంది.




# శ్రీనివాస మంగాపురం సెకండ్ సింగిల్ ప్రోమో

మంగళవారం సినిమా హిట్ తరువాత అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తోన్న చిత్రాల్లో శ్రీనివాస మంగాపురం ఒకటి. ఘట్టమనేని వారసుడు జయకృష్ణ హీరోగా పరిచయమవుతోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ రవీనా టాండన్ కుమార్తె రషా తడానీ హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, సాంగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమాను వైజయంతీ మూవీస్ బ్యానర్ పై అశ్వినీదత్ సమర్పించడం మరింత బజ్ ని క్రియేట్ చేసింది. తాజాగా శ్రీనివాస మంగాపురం నుంచి సెకండ్ సింగిల్ ప్రోమోను మేకర్స్ రిలీజ్ చేశారు. మంగా మంగా అంటూ సాగే ఈ సాంగ్ ఆద్యంతం ఆకట్టు కొంటుంది. తిరుపతిలో జరిగే ప్రేమకథగా శ్రీనివాస మంగాపురం తెరకెక్కుతోంది. కొత్తగా తిరుపతి కొచ్చిన కుర్రోళ్ళని బతకనివ్వరా..? అన్నదమ్ములు లేరా మీకు? అంటూ హీరో.. హీరోయిన్ అందాన్ని చూసి మైమరచిపోయి.. ఆమెపై ఉన్న ప్రేమ భావాలను తెలిపుతున్నట్లు లిరిక్స్ వింటుంటే అర్థమవుతోంది.జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన ఈ సాంగ్ కి కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించాడు. ఇక రేవంత్ తన వాయిస్ తో ఈ సాంగ్ ని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లాడు. జయకృష్ణ క్యూట్ స్టెప్స్, మాస్ లుక్, రషా అందం, విజువల్స్ అదిరిపోయాయి. మే 13 న ఫుల్ సాంగ్ ను రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకొంటున్న ఈ చిత్రం త్వరలోనే రిలీజ్ కి సిద్ధమవుతోంది.




# వరుస ఫ్లాపులతో ముందు జాగ్రత్త రెమ్యూనరేషన్ భారీగా తగ్గించుకున్న రవితేజ

మాస్ మహారాజా రవితేజ గత కొంతకాలంగా బాక్సాఫీస్ వద్ద సరైన విజయాన్ని అందుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకప్పుడు వరుస హిట్లతో టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక మార్కెట్‌ను సృష్టించుకున్న రవితేజ, ఇప్పుడు వరుస పరాజయాలతో కెరీర్‌లో వైఫల్య దశను ఎదుర్కొంటున్నారు. ఇటీవల విడుదలైన సినిమాలు ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోకపోవడంతో, ఆయన తన తదుపరి ప్రాజెక్టుల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇప్పటివరకు కమర్షియల్ ఎంటర్‌టైనర్స్‌తో ప్రేక్షకులను అలరించిన రవితేజ, ఇప్పుడు మార్కెట్ పరిస్థితులను బట్టి తన నిర్ణయాల్లో మార్పులు చేస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా రెమ్యూనరేషన్ విషయంలో ఆయన తీసుకున్న తాజా నిర్ణయం చిత్రసీమలో హాట్ టాపిక్‌గా మారింది. ఒకప్పుడు సినిమా కోసం రూ.25 కోట్ల వరకు పారితోషికం తీసుకున్న రవితేజ, ప్రస్తుతం తన రెమ్యూనరేషన్‌ను రూ.15 కోట్లకు తగ్గించుకున్నారని ప్రచారం. నిర్మాతలపై అదనపు భారం పడకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. వరుస డిజాస్టర్ల తర్వాత మార్కెట్‌లో తన స్థాయిని మళ్లీ నిలబెట్టు కోవాలంటే ముందుగా మంచి విజయాన్ని అందుకోవాల్సిన అవసరం ఉందని రవితేజ భావిస్తున్నారట. అందుకే ప్రస్తుతం కథల ఎంపికలో కూడా ఆయన చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ప్రస్తుతం రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'ఇరుముడి' పై ఇండస్ట్రీలో మంచి ఆసక్తి నెలకొంది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ సినిమా రవితేజ కెరీర్‌లో పూర్తిగా భిన్నమైన ప్రయత్నంగా చెబుతున్నారు. ఇప్పటివరకు ఎక్కువగా మాస్, కామెడీ, యాక్షన్ ఎంటర్‌టైనర్స్ చేసిన రవితేజ, ఈసారి థ్రిల్లర్ జానర్‌ను ఎంచుకోవడం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. 'ఇరుముడి' సినిమా కథ, ట్రీట్‌మెంట్, రవితేజ పాత్ర పూర్తిగా కొత్తగా ఉండబోతున్నాయని సమాచారం. ఈ సినిమా విజయమే ఇప్పుడు ఆయన కెరీర్‌కు చాలా కీలకంగా మారింది. ఒకవేళ ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధిస్తే రవితేజ మళ్లీ ఫామ్‌లోకి రావడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.




PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656